

22ND ANNIVERSARY

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక


మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

శనివారం 20-06-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 74 రూ॥ 6.00





# ఉత్తమ్ గుడ్ డెసిషన్..

# స్టీఫేన్ సూపర్ సజెషన్



## కిరాయి తప్పింది.. ప్రభుత్వానికి భారం దిగింది





## ఖజానాకు 300 కోట్లు చేరింది!


## రెండేళ్లుగా గోడౌన్లలో బఫర్ స్టాక్ ఖాళీ అయ్యింది




చీఫ్ ఎడిటర్

కట్టా రాఘవేందర్ రావ్

9063524136, 9908658888


హైదరాబాద్, నేటిధాత్రి:


ఒక మంచి ప్రయత్నం జరిగింది. రాష్ట్ర ఖజానాకు రూ.300 కోట్లు చేరింది. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తీసుకున్న నిర్ణయం వల్ల ఒక మంచి పని జరిగింది. అయితే ఈ విషయం అర్థం కాని కొన్ని మీడియా సంస్థలు అవగాహనా రాహిత్యంతో లేని పోని ప్రచారం చేస్తున్నారు. ప్యాక్ట్ చెక్ చేసుకోకుండానే రకరకాల వార్తలు ప్రసారం చేస్తున్నారు. లేని పోని అపోహలకు కారణమౌతున్నారు. గతంలో నేటిధాత్రి దినపత్రిక ఓ వార్త కథనం రాసింది. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు గత రెండేళ్లుగా సన్న బియ్యం సరఫరా చేస్తున్నారు. రేషన్ షాపులకు గతంలో దొడ్డు బియ్యం సరఫరా చేసేవారు. కాంగ్రెస్ ప్రభుత్వం విచ్చిన తర్వాత రాష్ట్రంలో రేషన్‌కార్డు దారులకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నారు. గతంలో సరఫరా చేసే బియ్యం రాష్ట్రంలో వున్న ప్రైవేటు వ్యక్తులకు చెందిన గోడౌన్లలో నిలువ చేస్తూ వుంటారు. అలా గతంలో నిలువ చేసిన బియ్యం బఫర్ స్టాక్‌ను వినియోగించుకోవాల్సిన అవసరం రాకుండాపోయింది. అందువల్ల ఆ బియ్యం గోడౌన్లలోనే వుంటోంది. ఆ గోడౌన్లు ఖాళీ చేసి, ప్రస్తుతం ఆ గోడౌన్లలో సన్న బియ్యం నిలువ చేయాలని ప్రభుత్వం సంకల్పించింది. ఆ బియ్యం మొత్తం దాదాపు లక్షా నలభై వేల మెట్రిక్ టన్నులు వుంది. ఆ బియ్యం కొనుగోలు కోసం ప్రభుత్వం టెండర్ ప్రకటించింది. ఆ గోడౌన్లలో వున్న దొడ్డు బియ్యాన్ని ఓపెన్ టెండర్ ద్వారా అమ్మకానికి పెట్టింది. ఓ ముగ్గురు టెండర్ దక్కించుకున్నారు. ప్రభుత్వం నిర్ణీత ధరను కిలో బియ్యానికి రూ.23గా నిర్ణయించింది. దాని వల్ల ప్రభుత్వ ఖజానాకు రూ.300 కోట్లు చేరింది. అయితే దీనిపై రాద్దాంతం చేసి రాష్ట్ర ప్రభుత్వాన్ని అబాసు పాలు చేయడం కోసం కొంత మంది మిల్లర్లు ప్రయత్నం చేస్తున్నారు. ఇక్కడ వాళ్ల స్వార్థం కూడ వుంది. కాని లేని లెక్కలను చెప్పి, మీడియాను కూడా కొంత మిల్లర్లు తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారు. ఆ మీడియా సంస్థలు నిజా నిజాలు తెలుసుకోకుండా మిల్లర్లు చెప్పిన మాటలే నమ్మి, అబద్దాలు ప్రసారం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేటు గోడౌన్లలో వున్న మొత్తం బియ్యం కేవలం లక్షా నలభై వేల మెట్రిక్ టన్నులు మాత్రమే. కాని మీడియా సంస్థలు ఒక కోటి నలభై లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం అంటూ వార్తా కథనాలు ప్రసారం

- రేషన్ షాపులకు బియ్యం సరఫరా కోసం బియ్యం నిలువ చేసేవారు.
- ప్రైవేట్ గోడౌన్లను బియ్యం నిలువ కోసం కిరాయి తీసుకున్నారు.
- రెండేళ్లుగా గోడౌన్లకు నెలకు రూ. 3 కోట్లు చెల్లిస్తూ వచ్చారు.
- దీనిపై గతంలో నేటిధాత్రి ఓ కథనం రాసింది.
- ప్రభుత్వం స్పందించింది..మంచి నిర్ణయం తీసుకున్నది.
- లక్షా నలభై వేల మెట్రిక్ టన్నుల దొడ్డు బియ్యం అమ్మకం జరిగింది.
- గోడౌన్ల లో వున్న బియ్యం మంచి రేటుకే ప్రభుత్వం అమ్మింది.
- ప్రైవేట్ గోడౌన్ నిర్వాహకులు బియ్యం చెడిపోకుండా జాగ్రత్తలు తీసుకుంటారు!
- ఒక్క బస్తా కూడా దారి తప్పే అవకాశం వుండదు.
- అయినా మంచి పనిని కూడా కొంత మంది మిల్లర్లు వివాదం సృష్టించాలని చూస్తున్నారు?
- కొన్ని మీడియా సంస్థలతో అబద్దాలు ప్రచారం చేస్తున్నారు.

## ఎపిసోడ్-2

### ఆత్మహత్యలు చేసుకుంటే బాకీ చెల్లించాల్సిన అవసరం లేదా?

- కోట్ల రూపాయలు బాకీ ఉన్నవారే ప్రభుత్వానికి పిటిషన్లు పెట్టి బ్లాక్మెయిల్ చేస్తున్నారా?
- పిటిషన్లు ఇస్తున్న వారి ఎలిజిబిలిటీ ఏంటి?
- ప్రభుత్వానికి వీరు ఎన్ని ఏసీకేలు బాకీ ఉన్నారు?
- ఆర్.ఆర్ ఆక్ట్ పెట్టి మిల్లులను ఎందుకు వేలం వెయ్యట్లేదు?
- ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టిన మిల్లర్లపై చర్యలకు ఎందుకు పూనుకోవట్లేదు?



త్వరలో మీ "నేటిధాత్రి"లో ఎక్స్‌క్లూజివ్ గా.

- దీనిపై కొన్ని మీడియా సంస్థలు అవగాహన లేని వార్తలు ప్రసారం చేస్తున్నాయి.
- లక్షా నలభై వేల మెట్రిక్ టన్నులకు బదులు కోటి నలభై లక్షల మెట్రిక్ టన్నులు అనుకుంటున్నారు!
- తెలంగాణలో పండే పంట ఎంతో కూడా అవగాహన లేకుండా వార్తలు రాస్తున్నారు.

పూర్తి వార్త 12లో

- గోడౌన్లు ఖాళీ చేసి భారం తగ్గించడం జరిగింది.
- సన్న బియ్యం నిలువల కోసం అవే గోడౌన్లను వినియోగించుకోవడం జరుగుతుంది!
- మిల్లర్లు అక్రమంగా వడ్లు, బియ్యం అమ్ముకోకుండా పోతుంది!
- అందుకే కొంత మంది మిల్లర్లు నాటకం ఆడుతోంది!



# నేటిధాత్రి

22ND ANNIVERSARY

తెలుగు వార్త పత్రిక



శనివారం 20-06-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 74 రూ॥ 6.00




నేటిధాత్రి exclusive

# అభివృద్ధిలో ఆదర్శం..




# ఎదురులేని నాయకత్వం!





## తెలంగాణ అద్భుత ప్రగతి .. రేవంత్ అహర్నిశలు కృషి!





- ఆడ బిడ్డలకు తెలంగాణాఅంతటా ఉచిత ప్రయాణం.
- తెలంగాణ ఆర్ టి సికి పూర్వ వైభవం.
- సన్న బియ్యం అన్నం.. పేదలకు వరం.
- హైడ్రాతో చెరువుల సంరక్షణం..ఆక్రమణ దారులకు అంకుశం.
- మూసి నదికి పునరుజ్జీవం.. స్వచ్ఛమైన మంచి నీటి పారకం.
- హైదరాబాద్ కు కొత్త వికాసం.. నల్లగొండ నుంచి పారిపోనున్న ఫ్లోరైడ్ భూతం.
- మహిళభ్యుదయానికి శ్రీకారం.. వడ్డీ లేని రుణాలతో స్వావలంబనం.
- మహిళా సంఘాలకు బస్సుల పథకం..
- మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం.
- ఫ్యూచర్ సిటితో హైదరాబాద్ కు కొత్త నిర్వచనం.











చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888

- దేశంలో నెంబర్ వన్ హైదరాబాద్ ఫ్యూచర్ సిటీ నిర్మాణం.
- తెలంగాణ లో పబ్లిక్ స్కూల్స్ నిర్మాణం..
- రేపటి తెలంగాణ విద్యా రంగానికి నవ శకం.
- రైతులకు మద్దతు ధర, బోనస్ లతో భరోసా ధైర్యం.
- రాహుల్ గాంధీని ప్రధాని చేయడం సంకల్పం.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి















## •కాంగ్రెస్ కు దేశమంతా పూర్వ వైభవం కోసం రేవంత్ రాజకీయ ప్రయత్నం.

**హైదరాబాద్, నేటిధాత్రి:**
ప్రజా ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, ఎన్నికల హామీల అమలు ఎంతో విజయవంతంగా అమలు జరుగతున్నాయి. ఎన్నికల హామీల అమలులో కొన్ని పూర్తి కాకపోయినా, ఎక్కడా సంక్షేమపథకాలు ఆగింది లేదు. గతం నుంచి అమలౌతున్న కొన్ని సంక్షేమ కార్యాక్రమాలు మరింత పకడ్బంధీగా అమలు చేస్తున్నారు. అందులో పేదలకు సన్న బియ్యం అనేది ఎంతో గొప్ప కార్యక్రమని చెప్పక తప్పదు. పేదలకు బియ్యం పథకం అనేది కొన్ని దశాబ్దాల క్రితం మొదలైంది. అది కూడా రెండు రూపాయలకు కిలో బియ్యం పేదలకు అన్నం అనే పేరుతో ఎన్టీఆర్ ప్రవేశ పెట్టారు. అప్పటి నుంచి ఈ పదకం నిర్విరామంగా కొనసాగుతోంది. అయితే రాను రాను ఆ పథకం ఉచిత బియ్యం పథకంగా అమలు చేస్తున్నారు. మధ్య ఈ పథకం ధరలు కూడా పెంచిన సందర్భం వుంది. తొలుత ఈ పదకం ప్రారంభించినప్పుడు రెండు రూపాయలు. తర్వాత వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 1.90పైసలకు ఇచ్చింది. ఆ తర్వాత వచ్చిన చంద్రబాబు దాని ధర పెంచారు. అప్పుడు 3.70పైసలకు కిలో బియ్యం ఇచ్చారు. మళ్లీ 2004 ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రెండు రూపాయలకు కిలో బియ్యం ఇచ్చారు. తర్వాత ఆ బియ్యం ఒక్క రూపాయికి ఇస్తూ వచ్చారు. ప్రస్తుతం ఉచితంగా ఇస్తున్నారు. అయితే రేవంత్ సర్కార్ బియ్యం ఉచితంగా ఇవ్వడమే కాదు, సన్న బియ్యం ఇవ్వడం అనేది పేదలకు వరంగా మారింది. ఈ రేషన్ బియ్యం పథకం ప్రారంభం నుంచి కొంత కాలం బాగానే బియ్యం సరఫరా చేశారు. కాని భహిరంగా మార్కెట్‌లో బియ్యం ధర పెరుగుతూ పోవడం వల్ల ప్రభుత్వం అందించే రేషన్ బియ్యం పేదలకు కూడా తినే పరిస్దితి కనిపించడం లేదన్న ఆరోపణలు అనేక సంవత్సరాలు వినిపించాయి. రేషన్ బియ్యం తీసుకోవడం, వాటిని అమ్ముకొని, పేద ప్రజలు సన్నాలు కొనుగోలు చేసుకోవడం అలవాటు చేసుకున్నారు. అలా కొనుగోలు చేసుకోలేని వాళ్లు ముక్కిన రేషన్ బియ్యం కూడా తింటూ వుండేవారు. తెలంగాణలో అందరూ సన్న బియ్యం తినాలన్న ఆలోచన రేవంత్ సర్కారు చేసింది. ఆర్ధికంగా స్ధితి మంతులతోపాటు, కడు పేదలు కూడా సన్న బియ్యం తినాలన్న గొప్ప నిర్ణయం సిఎం. రేవంత్ తీసుకున్నారు. గత రెండేళ్ల కాలంగా తెలంగాణలో రేషన్ కార్డులున్న పేదలందరికీ సన్న బియ్యం ఇస్తున్నారు. దాంతో పేదలు ఎంతో సంతోషంగా వున్నారు. కడుపు నిండా సన్న బియ్యం తింటున్నారు. ఆత్మాభిమానంతో బతుకుతున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం తింటున్నామని, పిల్లలు ఎవరి ముఖం చూడాల్సి రావడం లేదంటున్నారు. గతంలో స్కూలుకు వేళ్లే పేద ప్రజల పిల్లలు, దొడ్డు బియ్యం అన్నం తీసుకువెళ్లేవారు. సన్న బియ్యం అన్నం తినే పిల్లల ముందు కూర్చోవడానికి దొడ్డు బియ్యం అన్నం తెచ్చుకున్న వాళ్లు ఇబ్బంది పడేవారు. పైగా అలాంటి సన్న బియ్యం అన్నం ఎప్పుడు తింటామని ఆ పసి హృదయాలు అనుకునేవి. ఇప్పుడు పేద బిక్కి, బిద, ధనిక అని తేడా లేకుండా అందరూ సన్న బియ్యం తింటున్నారు. గర్వంగా రేవంత్ సర్కారు పుణ్యమే అని చెప్పుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీని కొనియాడుతున్నారు. రేవంత్ సర్కారు చేసిన మరో అద్భుతమైన నిర్ణయంలో రైతులకు రెండు లక్షల వరకు రుణ మాఫీ అనేది ఒక చరిత్రగానే చెప్పొచ్చు. ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీ మేరకు రుణాలున్న అందరు రైతులకు రెండు లక్షల వరకు మాఫీ చేశారు. ఇది రైతు లోకంలో ఆనందాన్ని రేవంత్ సర్కారు మీద ప్రశంసలు కురిపించింది. గతంలో ఇంత పెద్ద ఎత్తున రుణ మాఫీ చేసిన ప్రభుత్వాలు లేవు. ఏక కాలంలో అంతంత మొత్తంలో రుణమాఫీ అనేది ఎప్పుడూ జరగలేదు. గతంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం దేశ వ్యాప్తంగా రుణ మాఫీ చేసింది. అప్పుడు దేశం మొత్తం మీద తొంబై వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేసిన ఘనత కూడా కాంగ్రెస్ పార్టీకే దక్కింది. అయితే తెలంగాణలో రైతు రుణమాఫీ కోసం రేవంత్ సర్కార్ సుమారు 27వేల కోట్లు ఖర్చు చేసింది. ఇంత పెద్దఎత్తున రుణమాఫీ చేయడం అన్నది గొప్ప విషయమనే చెప్పాలి. లక్షల మంది రైతులు ఊరటపొందారు. పైగా అటు రుణమాఫీ చేయడమే కాకుండా అదే సమయంలో రుణాలు రీ షెడ్యూల్ చేసి, రుణాలు అందించారు. రైతులను పెద్దఎత్తున ఆదుకున్నారు. ఇది కూడ పెద్ద సంచనలమే అని చెప్పక తప్పదు. ఒకే సమయంలో అటు రుణమాఫీతో పాటు, మళ్లీ సాగుకోసం రుణాలు మంజూరు చేయడంతో తెలంగాణలో సాగు మరింత పెరిగింది. అంతటి భారాన్ని మోసిన రేవంత్ సర్కారు రైతుబంధు కొంత ఆలస్యం చేసినా రైతులు పట్టించుకోవడం లేదు. వారి తలపై వున్న రుణభారం దిగిందన్న ఆనందంతోనే వున్నారు. రైతు బంధు వల్ల ఒకగూరిన మేలు కంటే రైతు రుణమాఫీ వల్ల ఎంతో ఊరట లభించింది. రుణ బారం తీరింది. అలా అప్పులేని రైతు తెలంగాణగా సిఎం. రేవంత్ రెడ్డి ఆదుకున్నారు. ఇక ఎన్నికల హామీలలో ప్రధానమైన అంశం. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం. దాని వల్ల ప్రభుత్వంపై ఏటా రూ. 33వేల కోట్ల భారం పడుతోంది. ఉచిత బస్సు ప్రయాణం అనేది పల్లె వెలుగులో మాత్రమే కాకుండా ఎక్స్ ప్రెస్ బస్సుల్లో కూడా అమలు చేస్తుండడంతో ఎంతో మందికి ఎంతో ఊరట లభిస్తోంది. నిత్యం కూలీ పనులుకు వెళ్లే వారికైనా, ఏదైనా ప్రైవేటు పనులు చేసుకునే మహిళలకు ఇది ఎంతో ఉపయోగకరంగా మారింది. అంతే కాదు పొరుగు గ్రామాలకు, మండలాలకు, జిల్లా స్దాయి మహిళా అదికారులకు కూడా ఉచిత బస్సు ప్రయాణం కలిసి వచ్చింది. ఈ పథకం మూలంగా అటు ఆర్ధిక వెసులుబాటుతో పాటు, మహిళలకు భద్రత కూడా పెరిగింది. అటు ఆర్ధికంగా, ఇటు సమాజికంగా మహిళలకు రక్షణ పెరగడం అనేది గొప్ప విషయమనే చెప్పాలి. మిగతా ఎన్నికల హామీలు అమలు చేయాలన్న సంకల్పంతో వున్నా, రాష్ట్ర ఖజానాపై వున్న అప్పులను తీర్చడం కోసం ఎంతో ఖర్చు చేయాల్సి వస్తోంది. అయినా గతం నుంచి అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలు నిర్విఘ్నంగానే కొనసాగుతున్నాయి. పేదలకు వైద్యం విషయంలో ఉచితంగా ఐదు లక్షల వరకు మాత్రమే గరిష్టంగా ప్రభుత్వం ఉచిత వైద్యం అందించేది. కాని రేవంత్ సర్కారు మాత్రం ఆ పరిమితిని ఏకంగా రూ. 10లక్షలకు పెంచడంతో ఎంతో క్రిటికల్ వైద్యం కూడా పేదలకు అందుతోంది. అంత ఖరీదైన వైద్యం అందుతుండడంతో ఎంతో మంది ప్రాణాలు కూడా నిలుస్తున్నాయి. పేదలు పెద్ద పెద్ద కార్పోరేట్ ఆసుపత్రుల్లోనూ మెరుగైన వైద్యం అందుకుంటున్నారు. ఆరోగ్య తెలంగాణ నిర్మాణం కోసం రేవంత్ సర్కారు పది లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తోంది. ఇతర అభివృద్ది నమూనా విషయానికి వస్తే మూసి నది శుద్ది అనేది గత ప్రభుత్వాలు ఏవీ చేయని రీతిలో శ్రీకారం చుట్టింది. మూసీ నదిని పూర్తి ప్రక్షాళన చేసేందుకు కసరత్తు జరుగుతోంది. దాంతో అటు సుందరమైన నగరంతోపాటు, కాలుష్య కాసారంలో మునిగి తేలుతున్న నల్లగొండను కూడా ఆ పీడ వదిలించేలా మూసి శుద్దీకరణ ప్రాజెక్టు పనులు జరగనున్నాయి. తెలంగాణలో అధ్భుతమైన పబ్లిక్ స్కూళ్ల నిర్మాణం జరగుతుందని ఎవరూ ఊహించలేదు. తెలంగాణలో ముఖ్యంగా హైదరాబాద్‌లో రామంతాపూర్ పబ్లిక్ స్కూల్, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ అనేవి ఎంతో పేరు గాంచినవి. వాటిని మించి ప్రభుత్వ స్కూళ్లు వుండాలనే లక్ష్యంతో పేద విద్యార్దులకు మెరుగైన విద్య అందించడం కోసం పబ్లిక్ స్కూళ్ల నిర్మాణం శరవేగంగా సాగుతోంది. ఆరుట్లలో ఇటీవల సిఎం. రేవంత్ రెడ్డి ఆ నమూనా స్కూల్‌ను ప్రారంభించారు. అధ్భుతమైన భవన నిర్మాణంతోపాటు, అన్ని అత్యాధునిక హంగులతో, పెద్ద పెద్ద కార్పోరేట్ స్కూళ్లను మించి సౌకర్యాలు,మౌలిక వసుతుల ఏర్పాటు చేశారు. చిన్న వయసు నుంచి కంప్యూటర్ ల్యాబులు, సైన్స్ ల్యాబులు, ఆట స్దలాలు, ఇలా చెప్పుకుంటూ పోతే అనేక సౌకర్యాల కల్పన ఆ పబ్లిక్ స్కూళ్లలో ఏర్పాటు చేయడం జరిగింది. తెలంగాణలో ప్రతి నియోజకవర్గంలో ఈ పబ్లిక్ స్కూళ్ల నిర్మాణం పూర్తయితే పేద పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు పడతాయని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.



నిష్పక్షపాత వార్తల నిలయం

22ND ANNIVERSARY వసంతాల అక్షరోద్యమం 2004-2026

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక




శనివారం 20-06-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 74 రూ॥ 6.00


# విపక్షాల కట్టడి వ్యూహంతో బీజేపీ తొందరపడుతోంది?




- పశ్చిమబెంగాల్ సక్సెస్‌తో పెరిగిన బీజేపీ దూకుడు
- మహారాష్ట్ర పరిణామాలు తాజా ఉదాహరణ
- తెలంగాణలో మెట్రో ఫేజ్ -2 రాజకీయం
- నిబంధనల పేరుతో రేవంత్ దూకుడుకు అడ్డుకట్ట
- ఉత్తరప్రదేశ్‌లో అఖిలేష్‌ను దెబ్బకొట్టే వ్యూహం
- ఆంధ్రప్రదేశ్‌లో మైండ్‌గేమ్ రాజకీయాలు
- విపక్ష నేతలకు మైలేజీ రాకుండా జాగ్రత్తలు
- కర్ణాటకలో సంక్షోభంలో బీజేపీ
- శివకుమార్ దూకుడు రాజకీయం




హైదరాబాద్, నేటిధాత్రి:
బీజేపీ ప్రతిపక్ష పార్టీలను బలహీనపరచడం లేదా విచ్ఛిన్నం చేయడం ద్వారా తప్పు మార్గంలో వెళ్తోందా అనే అంశంపై దేశ రాజకీయాల్లో భిన్నమైన అభిప్రాయాలు ఉన్నాయి. బలమైన ప్రతిపక్షం లేకపోతే ప్రజాస్వామ్య వ్యవస్థ బలహీనపడుతుందన్నది విమర్శకుల అభిప్రాయం. ఈడీ, సీబీఐ వంటి సంస్థలను ఉపయోగించి ప్రతిపక్ష నేతలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ప్రాంతీయ అస్తిత్వాన్ని, స్థానిక నాయకత్వాల ను దెబ్బతీసేలా వ్యూహాలు ఉన్నాయనే విమర్శఉంది. ఇతర పార్టీల నాయకులను చేర్చుకోవడం వల్ల రాజకీయ నైతికత దెబ్బతింటుందని కొందరి అభిప్రాయం. అయితే దేశ ప్రగతికి వారసత్వ, కుటుంబ రాజకీయాలు అవరోధమని, వాటిని అంతం చేయడమే తమ లక్ష్యమని బీజేపీ పేర్కొంటున్న ది. ప్రతిపక్షాలు తమ సొంత వైఫల్యాలు, అంతర్గత కలహాల వల్లే బలహీన పడుతున్నాయని స్పష్టం చేయడమే కాదు, దర్యాప్తు సంస్థలు కేవలం అవినీతికి పాల్పడిన వారిపైనే చర్యలు తీసుకుంటున్నాయన్న సంగతిని గుర్తుచేస్తోంది దేశంలో బలమైన, స్థిరమైన ప్రభుత్వం ఉండటం వల్ల అంతర్జాతీయంగా భారత్ ప్రతిష్ట పెరుగుతుందన్నది బీజేపీ అభిప్రాయం.

మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్ మరియు ఉత్తరప్రదేశ్ (సమాజ్వాదీ పార్టీ) వంటి రా ష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలను విడగొట్టడం లేదా బలహీనపరచడంలో బీజేపీ అనుసరిస్తున్న వ్యూహాలను (పొలిటికల్ గేమ్) రాజకీయ విశ్లేషకులు రెండు భిన్నమైన కోణాల్లో చూస్తున్నారు. ఒకవైపు విమర్శకులు దీనిని "ప్రతిపక్ష రహిత భారత్" కోసం జరుగుతున్న ప్రయత్నంగా భావిస్తుంటే, మరోవైపు బీజేపీ మద్దతుదారులు దీనిని స్థిరమైన పరిపాలన కోసం మరియు వారసత్వ రాజకీ యాలకు వ్యతిరేకంగా తీసుకుంటున్న చర్యలుగా సమర్థిస్తున్నారు.

## మహారాష్ట్ర

ఆపరేషన్ కమల్ కింద శివసేన (యూబీటీ) నుండి ఏకనాథ్ షిండే వర్గాన్ని, అలాగే ఎన్సీపీ నుండి అజిత్ పవార్ వర్గాన్ని వేరు చేయడం ద్వారా మహారాష్ట్రలో మహా వికాస్ అఘాడీ (ఎంవీఏ) కూటమిని బీజేపీ వ్యూహాత్మకంగా దెబ్బతీసింది. ఉద్ధవ్ థాకరే నేతఅత్వంలోని శివసేన (యూబీటీ) కి చెందిన మెజారిటీ ఎంపీలు అధికార షిండే వర్గంలోకి మారేందుకు సిద్ధంగా ఉన్నారనే వార్తలు రాజకీయ ప్రకంపనలు సఅష్టిస్తున్నాయి. బాల్ థాకరే హిందుత్వ వారసత్వాన్ని తమ కూటమి వైపు తిప్పుకోవడం ద్వారా శివసేన మూలాలను దెబ్బతీయడం, తద్వారా రాష్ట్రంలో బీజేపీ అతి పెద్ద శక్తిగా ఎదగడం దీని ముఖ్య ఉద్దేశం.

## మధ్యప్రదేశ్

2020లో జ్యోతిరాదిత్య సింథియా నేతఅత్వంలోని కాంగ్రెస్ ఎమ్మెల్యేలను తమ వైపు తిప్పుకోవ డం ద్వారా కమల్ నాథ్ ప్రభుత్వాన్ని కూల్చివేసి బీజేపీ అధికారాన్ని చేజిక్కించుకుంది. ప్రత్యర్థి పార్టీల్లో అసంతఅప్తితో ఉన్న బలమైన యువ నాయకత్వాన్ని ఆకర్షించడం ద్వారా ప్రతిపక్షాలను నైతికంగా మరియు సంఖ్యాపరంగా కోలుకోలేని దెబ్బతీసే బీజేపీ వ్యూహం ఇక్కడ సక్సెస్ అయింది.

## పశ్చిమబెంగాల్

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో మమతా బెనర్జీ నేతఅత్వంలోని టీఎంసీపై బీజేపీ భారీ విజయాన్ని సాధించి చారిత్రాత్మక మార్పును తెచ్చింది. మమతా బెనర్జీకి పెద్ద షాక్ ఇస్తూ, దాదాపు 20 మంది టీఎంసీ ఎంపీలు విడిపోయి ఎన్డీఏ కూటమికి మద్దతు ప్రకటించారు. క్షేత్రస్థాయిలో హిందుత్వ ఎజెండా, అవినీతి ఆరోపణలను (ముఖ్యంగా ఆర్‌జీ కర్ ఆసుపత్రి ఘటన వంటివి) వాడుకుంటూ, జాతీయ స్థాయిలో ఎన్డీఏ బలాన్ని పెంచుకోవడానికి టీఎంసీ ఎంపీల నుంచి పరోక్ష విధానాల్లో మద్దతు కూడగడుతోంది.

## ఉత్తరప్రదేశ్

మహారాష్ట్ర, బెంగాల్ పరిణామాల తర్వాత ఇప్పుడు అఖిలేష్ యాదవ్ నేతఅత్వంలోని సమాజ్ వాదీపార్టీ (ఎస్పీ) కూడా భారీ చీలిక వైపు వెళ్తోందని ఎన్డీయే కూటమి భాగస్వామ్య పక్షాలు (ఓపీ రాజ్‌భర్ వంటి వారు) ఆరోపిస్తున్నాయి. సమాజ్‌వాదీ పార్టీలో అంతర్గత గందరగోళం ఉందనే ప్రచారాన్ని బలంగా తీసుకెళ్లడం ద్వారా, 2027 యూపీ ఎన్నికలకు ముందే ఆ పార్టీ ప్రతిష్టను దెబ్బతీయాలన్నది బీజేపీ వ్యూహమని విశ్లేషకుల అంచనా. అయితే ఎస్పీ నేతలు ఈ ఆరోపణలను కొట్టిపారేస్తున్నారు.

## తెలంగాణలో మెట్రో ఫేజ్-2 చుట్టూ రాజకీయాలు

హైదరాబాద్ మెట్రో ఫేజ్-2విస్తరణ చుట్టూ తెలంగాణలో బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాల మధ్య తీవ్రస్థాయి పొలిటికల్ గేమ్ నడుస్తోంది. రూ. 38,595 కోట్ల అంచనా వ్యయంతో 122.9 కిలోమీటర్ల మేర ప్రతిపాదించిన ఈ ప్రాజెక్టును ఇరు పార్టీలు తమ రాజకీయ ప్రయోజనాల కోసం, క్రెడిట్ గేమ్ కోసం వాడుకుంటున్నాయి. మెట్రో ఫేజ్-1ను ఎల్‌అండ్‌టీ నుండి తెలంగాణ ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడానికి, అలాగే ఫేజ్-2 విస్తరణకు ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐఆర్ ఎఫ్‌సీ) ద్వారా మంజూరైన తక్కువ వడ్డీ రుణం (మొదటి విడత రూ.1,461 కోట్లు) జూన్‌లో నిలిచిపోయింది. కేంద్రం నేరుగా ప్రాజెక్టును తిరస్కరించకుండా, లోన్ చెల్లింపులు, మేనేజ్‌మెంట్ మరియు ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ (ఓఅండ్ఎం) పై స్పష్టత ఇవ్వాలంటూ సాంకేతిక కారణాలు, షరతులను తెరపైకి తెచ్చింది. దీనివల్ల ప్రాజెక్ట్ ఆలస్యమవుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నట్లు, మెట్రో ఫేజ్-2 విస్తరణ మార్గాలు సికింద్రాబాద్ (కిషన్ రెడ్డి), మల్కాజ్‌గిరి, చేవెళ్ల, మెదక్ వంటి నలుగురు బీజేపీ ఎంపీల పరిధిలోకి వస్తాయి. ఈ ప్రాజెక్టుకు కేంద్రం 50% నిధులు ఇస్తామని సూత్రప్రాయంగా అంగీకరించింది. అయితే, కాంగ్రెస్ ప్రభు త్వం దీని పూర్తి క్రెడిట్ తీసుకోకుండా ఉండేందుకు, ప్రాజెక్టును కేంద్ర-రాష్ట్రాల సంయుక్త కమిటీ ద్వారానే నడపాలని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి పట్టుబడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సరైన ముందస్తు సాధ్యసాధ్యాల నివేదిక లేదా సమగ్ర ప్రాజెక్ట్ నివేదిక (డీపీఆర్)ను కేంద్రానికి సమర్పించలేదని తెలంగాణ బీజేపీ అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు ఆరోపిస్తున్నారు. తమ పరిపాలనా లోపాలను, నిధుల కొరతను దాచడానికే రేవంత్ రెడ్డి కేంద్రంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా కాంగ్రెస్‌ను డిఫెన్స్‌లో పడేయడం బీజేపీ వ్యూహం. అహ్మ దాబాద్, విశాఖపట్నం, ఉత్తరప్రదేశ్ నగరాల మెట్రో ప్రాజెక్టులకు వేగంగా నిధులు ఇచ్చిన కేం ద్రం, హైదరాబాద్‌కు మాత్రం అడ్డంకులు సఅష్టిస్తోందని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. కేంద్రం తెలంగాణకు ఎప్పుడూ అన్యాయం చేయలేదని, హైవేలు, ఎంఎంటీఎస్ (ఎంఎంటీఎస్ ఫేజ్-2) వంటి వాటికి భారీగా నిధులు ఇచ్చామని చెప్తూ, మెట్రో విషయంలో కేవలం నిబంధనల ప్రకారమే వెళ్తున్నామని బీజేపీ సమర్థించుకుంటోంది. బీజేపీ ఎంపీలు ఉన్నా హైదరాబాద్ అభివఅద్ధిని కేంద్రంతొక్కిపెడుతోందని,కేంద్రం భాగస్వామి కాకపోతే మాకు ఎన్‌ఓసీ ఇవ్వండి, మేమే 100% సొంత నిధులతో కడతామని కాంగ్రెస్ ప్రభుత్వం వాదిస్తోంది. ప్రాజెక్ట్ ప్రతిపాదనలు ఎలా చేయాలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలియదని, ఫేజ్-1 అప్పుల బాధ్యతలపై స్పష్టత ఇచ్చి, జాయింట్ కమిటీకి అధికారులను పంపితేనే ముందుకెళ్తామని బీజేపీ స్పష్టం చేస్తోంది. బీజేపీ ఇక్కడ "చట్టబద్ధమైన నిబంధనలు-నిధుల నియంత్రణ" అనే ఆయుధాన్ని వాడుతూ, రేవంత్ రెడ్డి ప్రభుత్వం మెట్రో ప్రాజెక్టును ఒంటరిగా పూర్తి చేసి మైలేజ్ పొందకుండా బ్రేకులు వేస్తోంది. అదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం 'తెలంగాణపై వివక్ష' అనే సెంటిమెంట్‌ను వాడుకుని పొలిటికల్ గేమ్ ఆడు తోంది.

## ఆంధ్రప్రదేశ్‌పై విభిన్న రాజకీయం

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి మరియు టీడీపీ అధినేత ఎన్. చంద్రబాబు నాయుడు విషయంలో బీజేపీ అనుసరిస్తున్న వ్యూహాత్మక రాజకీయ ప్రణాళికను రాజకీయ విశ్లేషకులు ఒక ప్రత్యేకమైన సమీకరణంగా చూస్తున్నారు. కేంద్రంలో ఎన్డీయే కూటమిలో చంద్రబాబు కీలక భాగస్వామిగా ఉన్నప్పటికీ, బీజేపీ తన దీర్ఘకాలిక రాజకీయ ప్రయోజనాలను దఅష్టిలో ఉంచుకుని అత్యంత వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఇటీవల ఏపీ నుండి ఖాళీ అయిన రాజ్యసభ స్థానాల కేటాయింపులో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ నేతఅత్వంలో ఒక సీటును బీజేపీ ఆశించింది. కేంద్రంలో చంద్రబాబు మద్దతుపై ఆధారపడి ఉన్నప్పటికీ, రాష్ట్రంలో టీడీపీ తన సొంత అభ్యర్థులకే (సానా సతీష్ బాబు వంటి వారికి) ప్రాధాన్యత ఇస్తూ బీజేపీకి రాజ్యసభ స్థానాన్ని తిరస్కరించింది. దీనిని బట్టి బీజేపీ ఒత్తిడి తెస్తున్నప్పటికీ, చంద్రబాబు తన పట్టు కోల్పోకుండా జాగ్రత్త పడు తున్నట్లు తెలుస్తోంది. ఏపీలో పవన్ కళ్యాణ్ మరియు చంద్రబాబుల బంధం చాలా బలంగా ఉంది. బీజేపీ జాతీయ నాయకత్వం పవన్ కళ్యాణ్‌తో నేరుగా ప్రత్యేక సంబంధాలను కొనసాగి స్తోంది. భవిష్యత్తులో చంద్రబాబు ఏకపక్ష నిర్ణయాలు తీసుకోకుండా ఉండేందుకు, లేదా కూటమి నుండి బయటకు వెళ్లకుండా కట్టడి చేయడానికి పవన్ కళ్యాణ్‌ను ఒక సంతులిత శక్తిగా బీజేపీ వాడుకుంటోందన్నది ఒక అభిప్రాయం! అమరావతి రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టుల కు కేంద్ర బడ్జెట్ ద్వారా నిధులు ఇస్తామని హామీ ఇచ్చినప్పటికీ, ఆ నిధుల విడుదల ప్రక్రియను విడతల వారీగా ఉంచుతోంది. ఒకేసారి భారీ నిధులు ఇస్తే చంద్రబాబుకు రాజకీయంగా తిరుగులేని మైలేజ్ వస్తుంది. అందువల్ల, నిధుల తాళం చేయిని కేంద్రం తన వద్దే ఉంచుకోవడం ద్వా రా, చంద్రబాబు ఎల్లప్పుడూ ఢిల్లీపై ఆధారపడేలా చూసుకోవడం బీజేపీ ఎత్తుగడ. దేశ వ్యాప్తం గా నియోజకవర్గాల పునర్విభజన బిల్లును కేంద్ర ప్రభుత్వం తీసుకు రానుండగా, చంద్రబాబు దీనికి పూర్తి మద్దతు ప్రకటించారు. భవిష్యత్తులో సీట్లు పెరిగితే ఏపీలో బీజేపీ తన సొంత బలాన్ని పెంచుకోవాలని చూస్తోంది. ప్రస్తుతానికి చంద్రబాబు నాయకత్వానికి జై కొడుతూనే, రాబోయే 2029 ఎన్నికల నాటికి ఏపీలో 'ఆపరేషన్ సౌత్' స్కెచ్‌తో తామే కింగ్ మేకర్ కావాలనేది బీజేపీ దీర్ఘకాలిక వ్యూహం. అసెంబ్లీలో వైసీపీని చంద్రబాబు పూర్తిగా బలహీనపరిచినప్పటికీ, కేంద్రంలోని బీజేపీ పెద్దలు జగన్ విషయంలో పూర్తిగా తలుపులు మూసేయలేదు. చంద్రబాబుపై ఒత్తిడి పెంచడానికి లేదా ఆయనను ఒక పరిధిలో ఉంచడానికి వైసీపీ రూపంలో ఒక ప్రత్యామ్నాయాన్ని తెరవెనుక సజీవంగా ఉంచడం ఢిల్లీ పెద్దల మైండ్ గేమ్. అయితే కేంద్రంలో కింగ్ మేకర్‌గా ఉంటూ ఏపీకి గరిష్టంగా నిధులు, ప్యాకేజీలు రాబట్టడం, లోకేష్‌ను తదుపరి లీడర్‌గా నిలబెట్టడం కోసం రాష్ట్రంలో టీడీపీ పట్టును కోల్పోకుండా చూసుకోవడం చంద్రబాబు అనుసరిస్తున్న వ్యూహం. కేంద్ర ప్రభుత్వ మనుగడకు చంద్రబాబు మద్దతు వాడుకుంటూనే, ఆయనను అతిగా బలోపేతం కాకుండా చూసుకోవడం, రాబోయే రోజుల్లో ప్రాంతీయ పార్టీల ప్రభావం తగ్గించి, ఏపీలో బీజేపీ కమలం ఒంటరిగా వికసించేలా పునాదులు వేసుకోవడం బీజేపీ వ్యూహం. ప్రస్తుతానికి చంద్రబాబు మరియు బీజేపీలది "పరస్పర అవసరాల రాజకీయం". చంద్రబాబుకు కేంద్రం మద్ద తు (అమరావతి నిధుల కోసం) ఎంత అవసరమో, మోదీ ప్రభుత్వానికి చంద్రబాబు ఎంపీల మద్దతు అంతే అవసరం. అందువల్ల బీజేపీ ప్రస్తుతానికి చంద్రబాబుతో స్నేహపూర్వకంగా ఉంటూనే, తెరవెనుక ఏపీలో తన సొంత సామ్రాజ్యాన్ని విస్తరించుకునే "సైలెంట్ గేమ్ ప్లాన్" అమలు చే స్తోంది.

## కర్నాటకలో రివర్స్ గేమ్

ఇక కర్నాటక విషయానికి వస్తే రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బి.వై. విజయేంద్ర (యడ్యూరప్ప కు మారుడు) నాయకత్వంపై సొంత పార్టీ సీనియర్ నేతలే తిరుగుబాటు జెండా ఎగరేశారు. విజ యేంద్రను తొలగించాలని సీనియర్లు డిమాండ్ చేస్తుండటంతో బీజేపీ తీవ్ర అంతర్గత సంక్షోభాన్నిఎదుర్కొంటోంది. దీనిని వాడుకుని కొందరు బీజేపీ ఎమ్మెల్యేలను తమ వైపు తిప్పుకోవాలని అధి కార కాంగ్రెస్ చూస్తోంది. కర్ణాటక కాంగ్రెస్ హైకమాండ్ ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సిద్ధ రామయ్య తన పదవికి రాజీనామా చేశారు. ఆయన స్థానంలో ట్రబుల్ షూటర్‌గా పేరొందిన డి.కె. శివకుమార్ కర్ణాటక నూతన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ప్రస్తుతంరాష్ట్రంలో జరుగుతున్న రాజ్యసభ మరియు శాసనమండలి ( ఎన్నికల్లో అసెంబ్లీ బలాన్ని బట్టి మెజారిటీ స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకునే దిశగా అడుగులు వేస్తుండటం తాజా పరిణామం.

మొత్తంమీద పరిశీలిస్తే బీజేపీ ఆడుతున్న ఈ రాజకీయ చదరంగం భారతీయ రాజకీయాల్లో సిద్ధాంతాల కంటే "అధికార సమీకరణాలు మరియు ఎన్నికల విజయాలే" పరమావధిగా మారాయనే విషయాన్ని స్పష్టం చేస్తోంది. వీటివల్ల ప్రతిపక్ష 'ఇండియా' కూటమి తీవ్రమైన ఆత్మరక్షణ లో పడిందనేది సుస్పష్టం.






# నేటిధాత్రి

22ND ANNIVERSARY

తెలుగు వార్త పత్రిక



శనివారం 20-06-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 74 రూ॥ 6.00


# పాఠశాలల్లోనే దేశ భవిష్యత్

## రూ. 50.73 కోట్ల క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధికి శ్రీకారం



- యంగ్ ఇండియా కిట్లతో విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం
- 15 వేల మంది విద్యార్థుల సమక్షంలో ఘనంగా కార్యక్రమం
- డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించిన గవర్నర్



హైదరాబాద్, నేటిధాత్రి:

దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే రూపుదిద్దుకుంటుందని, ప్రభుత్వ విద్యను కార్పొరేట్ స్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. ఎల్బీ స్టేడియంలో గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాతో కలిసి యంగ్ ఇండియా వెల్‌కమ్ కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.


గురుకుల విద్యార్థులకు 22 రకాల వస్తువులు, హాస్టల్ విద్యార్థులకు 10, డే స్కాలర్లకు 7 రకాల విద్యా సామగ్రితో కూడిన కిట్లను పంపిణీ చేశారు. విద్యార్థులు ఆత్మగౌరవంతో విద్యను అభ్యసించేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని సీఎం పేర్కొన్నారు.

ఈ సందర్భంగా 15 వేల మంది విద్యార్థులతో గవర్నర్ డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి విద్య, క్రీడల్లో రాణించాలని పిలుపునిచ్చారు. అదే వేదికపై రాష్ట్రవ్యాప్తంగా రూ. 50.73 కోట్ల విలువైన క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. మినీ స్టేడియాలు, క్రీడా అకాడమీలు, శిక్షణ కేంద్రాల ఏర్పాటు ద్వారా గ్రామీణ ప్రాంతాల యువతకు మెరుగైన అవకాశాలు కల్పించనున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది.

విద్య, క్రీడలు, వ్యక్తిత్వ వికాసం అనే మూడు లక్ష్యాలతో తెలంగాణలో కొత్త తరానికి బలమైన పునాది వేస్తున్నామని సీఎం స్పష్టం చేశారు. విద్యాశాఖకు బడ్జెట్‌లో భారీ కేటాయింపులు చేసి ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రభుత్వ విద్యపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతోందని, కొన్ని పాఠశాలల్లో అడ్మిషన్ల కోసం పోటీ నెలకొనడం ఇందుకు నిదర్శనమన్నారు. వెనుకబడిన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య, వసతి, క్రీడా సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా క్రీడా మౌలిక సదుపాయాల విస్తరణతో గ్రామీణ ప్రతిభకు కొత్త అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధే తెలంగాణ భవిష్యత్‌కు బలమైన పునాదిగా నిలుస్తుందని సీఎం అభిప్రాయపడ్డారు.

# నేడు అన్నదాత సుఖీభవ నిధుల విడుదల





- రూ. 3,125 కోట్లు పంపిణీకి రంగం సిద్ధం
- 46.85 లక్షల రైతు కుటుంబాలకు లబ్ధి
- లింగంగుంట్లలో నిధులు విడుదల చేయనున్న సీఎం చంద్రబాబు

అమరావతి, నేటిధాత్రి:

రాష్ట్రంలోని రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు అన్నదాత సుఖీభవ నిధులను ఏపీ ప్రభుత్వం శనివారం విడుదల చేయనుంది. పల్నాడు జిల్లా చిలకలూరిపేట నియోజకవర్గంలోని లింగంగుంట్లలో నిర్వహించే కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ నిధులను విడుదల చేయనున్నారు.

2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన తొలి విడత సాయాన్ని రైతుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేయనుంది. అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకాల ద్వారా ఈ ఏడాది తొలి విడతగా రూ. 3,125 కోట్లు పంపిణీ చేయనున్నారు. ఈ నిధుల ద్వారా రాష్ట్రంలోని 46.85 లక్షల రైతు కుటుంబాలు లబ్ధి పొందనున్నాయి. మరోవైపు, ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పీఎం-కిసాన్) పథకం కింద కేంద్ర ప్రభుత్వం కూడా శనివారం నిధులను విడుదల చేయనుంది. పశ్చిమ బెంగాల్‌లోని హుగ్లీ జిల్లా తారకేశ్వర్‌లో నిర్వహించే కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రైతుల ఖాతాల్లో నిధులు జమ చేయనున్నారు. దీంతో ఒక్కో రైతు ఖాతాలో రూ. 2 వేల చొప్పున నగదు జమ కానుంది. ఈ నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకే రోజు రైతుల ఖాతాల్లో నేరుగా నగదు జమ చేయనున్నాయి. ఇక మరోవైపు, జూన్ 30న తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా నిధులను విడుదల చేయాలని నిర్ణయించింది. ఉమ్మడి ఖమ్మం జిల్లా మధిరలో నిర్వహించే సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు భరోసా నిధులను విడుదల చేయనున్నారు.

# హైదరాబాద్‌లో జనసేన పార్టీ కార్యాలయం

- మణికొండ మల్కం చెరువు సమీపంలో కొత్త ఆఫీస్
- జెండా ఎగురవేసి ప్రారంభించిన జనసేనాని పవన్ కళ్యాణ్





హైదరాబాద్, నేటిధాత్రి:

హైదరాబాద్‌లో జనసేన పార్టీ నూతన రాష్ట్ర కార్యాలయం ప్రారంభమైంది. పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శుక్రవారం కార్యాలయాన్ని ప్రారంభించారు.

హైదరాబాద్‌లోని మణికొండ మల్కం చెరువు సమీపంలో నూతనంగా నిర్మించిన జనసేన తెలంగాణ రాష్ట్ర కార్యాలయం ప్రత్యేక పూజా కార్యక్రమాల మధ్య అధికారికంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ జెండాను ఆవిష్కరించి కార్యాలయంలోకి అడుగుపెట్టారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం తెలంగాణ తల్లి చిత్రపటానికి నివాళులర్పించి, రాష్ట్ర నాయకులతో సమావేశమయ్యారు.

రాబోయే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ఎన్నికల్లో జనసేన పార్టీ బరిలోకి దిగుతుందని పవన్ కళ్యాణ్ ఇప్పటికే స్పష్టం చేశారు. అవసరమైతే ఒంటరిగానే ఎన్నికల్లో పోటీ చేస్తామని, పార్టీ బలోపేతం కోసం త్వరలో తెలంగాణ వ్యాప్తంగా పర్యటిస్తానని ప్రకటించారు.

గ్రేటర్ ఎన్నికలను సవాల్‌గా తీసుకుని క్షేత్రస్థాయిలో క్యాడర్‌ను సమాయత్తం చేయడమే లక్ష్యంగా ఈ నూతన కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా ఉన్న జనసేన పార్టీ, ఇప్పుడు తెలంగాణలోనూ తన రాజకీయ విస్తరణపై దృష్టి సారించింది. రాష్ట్రంలో పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేయడం, సభ్యత్వ నమోదు, కొత్త చేరికలను ప్రోత్సహించడం లక్ష్యంగా త్వరలో ప్రత్యేక జాయినింగ్స్ కమిటీని కూడా ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం. ఈ కార్యాలయం నుంచే తెలంగాణలో పార్టీ కమిటీల ఏర్పాటు, రాజకీయ వ్యూహాల రూపకల్పన, ప్రజా కార్యక్రమాల నిర్వహణ చేపట్టనున్నారు.

ఇటీవలి కాలంలో హైదరాబాద్‌లో పవన్ కళ్యాణ్ నిర్వహించిన మీడియా సమావేశం, ఢిల్లీలో జరిగిన 'సేన ప్రస్థానం' కార్యక్రమంలో తెలంగాణ రాజకీయాలపై చేసిన వ్యాఖ్యలు, హనుమకొండలో అభిమాని నిరంజన్‌ను పరామర్శించడం వంటి పరిణామాలు జనసైనికుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి.

ఆంధ్రప్రదేశ్‌లో సాధించిన విజయాన్ని తెలంగాణలోనూ పునరావృతం చేయాలనే లక్ష్యంతో జనసేన ముందుకు సాగుతోంది. ఈ నూతన కార్యాలయం ప్రారంభంతో తెలంగాణ రాజకీయాల్లో జనసేన తదుపరి రాజకీయ కార్యాచరణపై ఆసక్తి నెలకొంది.

# ఎన్నికల హామీలను విస్మరించిన కాంగ్రెస్

## మాఫియా నాయకుడిలా రేవంత్ వ్యవహారశైలి





- కేసీఆర్‌ను తిట్టడమే పనిగా పాలన సాగిస్తున్నారు
- రైతుబంధు బంద్.. రైతుల పరిస్థితి దారుణం
- మల్కాజిగిరి కార్యకర్తల సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ తీవ్ర విమర్శలు

హైదరాబాద్, నేటిధాత్రి:

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అబద్ధాలు, మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. మల్కాజిగిరి నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఆయన, రాష్ట్ర ప్రభుత్వ పనితీరుపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.

ప్రభుత్వం ఏర్పడి చాలా కాలం గడిచినా ఎన్నికల హామీలు, గ్యారంటీల అమలుపై ఎలాంటి పురోగతి కనిపించడం లేదని కేటీఆర్ అన్నారు. ప్రజలు ప్రశ్నిస్తే సమాధానాలు చెప్పకుండా ముఖ్యమంత్రి వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్‌ను విమర్శించడమే ప్రభుత్వ ప్రధాన కార్యంగా మారిందని, పాలన పూర్తిగా గాడితప్పిందని విమర్శించారు. రాష్ట్రంలో అభివృద్ధి నిలిచిపోయిందని, అప్పులు మాత్రం భారీగా పెరిగాయని


కేటీఆర్ ఆరోపించారు. గత ప్రభుత్వం చేపట్టిన పనులకే రిబ్బన్లు కట్ చేస్తూ ప్రభుత్వం ప్రచారం చేసుకుంటోందని ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లో పేదలకు కొత్త ఇళ్లు నిర్మించకపోయినా, హైడ్రా పేరుతో ఉన్న ఇళ్లను కూల్చివేస్తున్నారని విమర్శించారు.

రైతుల పరిస్థితి అత్యంత ఆందోళనకరంగా మారిందని కేటీఆర్ పేర్కొన్నారు. ధాన్యం కొనుగోళ్లలో తీవ్ర నిర్లక్ష్యం కనిపిస్తోందని, రైతుబంధు నిధుల చెల్లింపులు నిలిచిపోయాయని ఆరోపించారు. రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదని అన్నారు.

కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి పెరుగుతోందని పేర్కొన్న కేటీఆర్, కేసీఆర్‌ను మళ్లీ అధికారంలోకి తీసుకురావడంలో ప్రజలే కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ కార్యకర్తలు ఎలాంటి ఒత్తిళ్లకు భయపడకుండా ప్రజల మధ్య ఉండాలని సూచించారు.

# సింగరేణిపై రాజకీయ రగడ

- బాయి బాటను అడ్డుకుంటున్నారు: కవిత
- సింగరేణిపై బీజేపీ చిల్లర రాజకీయాలు: అద్దంకి
- రైతులపై ఆంక్షలు సరికాదు: నిరంజన్ రెడ్డి



పెద్దపల్లి/హైదరాబాద్/మహబూబ్‌నగర్:

సింగరేణి కార్మికుల సమస్యలను వెలుగులోకి తెచ్చేందుకు చేపట్టిన 'బాయి బాట' కార్యక్రమాన్ని ప్రభుత్వం అడ్డుకుంటోందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత ఆరోపించారు. సింగరేణిలో నాణ్యమైన యంత్రాలు, భద్రతా ప్రమాణాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.

మరోవైపు సింగరేణి అంశంపై బీజేపీకి మాట్లాడే నైతిక హక్కు లేదని ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ మండిపడ్డారు. బొగ్గు గనుల ప్రైవేటీకరణకు మద్దతిస్తున్న బీజేపీ నేతలు ఇప్పుడు సింగరేణి పేరుతో రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు.

ఇక రైతులకు కేవలం ఏడు రకాల పంటల సాగుకే పరిమితం చేయడం సరికాదని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి హెచ్చరించారు. రైతులకు పంట ఎంపిక స్వేచ్ఛతో పాటు కొనుగోలు భరోసా కల్పించాలని, రైతు భరోసా, బీమా నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ఎల్‌నినో ప్రభావంతో ఇప్పటికే రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇలాంటి సమయంలో సాగుపై ఆంక్షలు విధించడం మరింత నష్టాన్ని తెచ్చిపెడుతుందని నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వం సూచిస్తున్న పంటలకు చీడపీడల బెడద ఎక్కువగా ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు.

సింగరేణి కార్మికుల భద్రత, సంక్షేమం, రైతుల సమస్యలపై ప్రభుత్వం స్పష్టమైన వైఖరి ప్రకటించాలని ప్రతిపక్ష నేతలు డిమాండ్ చేశారు. కార్మికులు, రైతుల సమస్యలను పక్కనబెట్టి రాజకీయ ఆరోపణలతో కాలయాపన చేయడం సరికాదన్నారు.

సింగరేణి, వ్యవసాయ రంగాల భవిష్యత్‌కు సంబంధించిన అంశాల్లో ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని స్పష్టమైన హామీలు ఇవ్వాలని, లేకుంటే ప్రజా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని ప్రతిపక్ష నాయకులు హెచ్చరించారు.

# కేంద్రం నిర్ణయం మేరకే కొంటే మీరెందుకు?



- కాంగ్రెస్‌ది రైతు వ్యతిరేక విశ్వాస ఘాతక ప్రభుత్వం
- రాహుల్ జన్మదినం రోజే రైతు డిక్లరేషన్‌కు చెల్లుచీటి
- రైతులపై విషం కక్కిన సీఎం రేవంత్ రెడ్డి
- రెండు బస్తాల యూరియాతో మిర్చి రైతులు ఏం చేయాలి?
- మీడియా సమావేశంలో ప్రభుత్వంపై హరీశ్‌రావు విమర్శలు

సిద్దిపేట, నేటిధాత్రి:

కేంద్రం కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ) నిర్ణయించిన పంటలను మాత్రమే కొంటామంటే ఇక రాష్ట్ర ప్రభుత్వం ఎందుకని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రశ్నించారు. పేపర్‌లెస్ కేబినెట్ అన్నారని, కానీ ఇది విశ్వాసం లేని కేబినెట్ అని విమర్శించారు. ఇది రైతు వ్యతిరేక, విశ్వాస ఘాతక ప్రభుత్వమని సీఎం రేవంత్ రెడ్డి సర్కారుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

శుక్రవారం సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదినం రోజే రైతు డిక్లరేషన్‌ను సీఎం రేవంత్ రెడ్డి తుంగలో తొక్కారని విమర్శించారు.

వరంగల్‌లో రాహుల్ గాంధీ రైతు డిక్లరేషన్ ప్రకటిస్తూ ధాన్యం ఏదైనా కనీస మద్దతు ధరతో పాటు బోనస్ కూడా ఇస్తామని చెప్పారని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు కేంద్రం చెప్పిందే కొంటాం, ఎంత కొనమంటే అంతే కొంటామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పడం రైతులను మోసం చేయడమేనని అన్నారు.

కేంద్రం కొన్నా, కొనకపోయినా అన్ని పంటలను కొనుగోలు చేసిన ఘనత మాజీ సీఎం కేసీఆర్ ప్రభుత్వానిదేనని హరీశ్‌రావు పేర్కొన్నారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పప్పు దినుసులు, వేరుశనగ వంటి పంటలను కేంద్రం పరిమిత స్థాయిలో మాత్రమే కొనుగోలు చేస్తుందని, మిగిలిన పంటను రైతులు ఎక్కడ అమ్ముకోవాలని ప్రశ్నించారు. రైతులను దళారుల దయాదాక్షిణ్యాలపై వదిలేయడం దారుణమన్నారు. ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని ప్రభుత్వం సూచిస్తోందని, కానీ వాటికి కొనుగోలు భరోసా ఇస్తుందా అని నిలదీశారు. రైతుల జీవితాలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెలగాటం ఆడుతున్నాయని విమర్శించారు.

ఎకరానికి రెండు బస్తాల యూరియా మాత్రమే ఇస్తామని చెప్పడం విడ్డూరమన్నారు. మిర్చి రైతులు ఎకరానికి ఐదు నుంచి ఆరు బస్తాల యూరియా వినియోగిస్తారని, అలాంటప్పుడు రెండు బస్తాలతో ఎలా సరిపోతుందని ప్రశ్నించారు. ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రభుత్వానికి సూచించారు.

45 రోజుల్లో రూ. 9 వేల కోట్ల రైతుబంధు ఇస్తామని చెప్పి 90 రోజులు గడిచినా రైతుల ఖాతాల్లో పూర్తి స్థాయిలో నగదు జమ కాలేదని విమర్శించారు. ఎకరానికి రూ. 15 వేల సాయం ఇస్తామని చెప్పి, 2024-25 వానాకాలం పంటకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. రైతుబంధు కింద కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు పంట సీజన్లకు కలిపి రూ. 29,358 కోట్ల బకాయిలు పెట్టిందని ఆరోపించారు. రైతు బీమా ఆగలేదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెబుతున్నారని, అయితే జనవరి నుంచి ఇప్పటి వరకు బీమా చెల్లింపులు జరిగాయా లేదా స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.

రాష్ట్రంలో 7,600 మంది రైతులకు బీమా అందలేదని, ప్రభుత్వం ప్రీమియం చెల్లించకపోవడమే కారణమని అన్నారు. కేబినెట్ తీసుకున్న పంటల కొనుగోలు నిర్ణయాన్ని ఉపసంహరించుకుని అన్ని పంటలను యథావిధిగా కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులకు క్షమాపణ చెప్పాలని కూడా హరీశ్‌రావు కోరారు.

# మైనర్ల డ్రైవింగ్‌పై ఉక్కుపాదం



హైదరాబాద్, నేటిధాత్రి:

మైనర్లు వాహనాలు నడపడం ఏ పరిస్థితుల్లోనూ సహించబోమని హైదరాబాద్ సీపీ సజ్జనార్ హెచ్చరించారు. నగరంలోని స్కూల్ యాజమాన్యాలు, సంబంధిత శాఖలతో నిర్వహించిన సమావేశంలో ఆయన విద్యార్థుల భద్రతపై కీలక సూచనలు చేశారు. నగర పరిధిలో 3,500కుపైగా పాఠశాలల్లో 12 లక్షలకుపైగా విద్యార్థులు చదువుతున్న నేపథ్యంలో సురక్షిత పాఠశాల వాతావరణం అత్యంత అవసరమని పేర్కొన్నారు. విద్యార్థులు స్కూల్‌కు ఎలా వస్తున్నారు, ఏ మార్గంలో ప్రయాణిస్తున్నారు అనే పూర్తి సమాచారం యాజమాన్యాల వద్ద ఉండాలని స్పష్టం చేశారు. పిల్లలు పాఠశాల ప్రాంగణంలోకి అడుగుపెట్టిన క్షణం నుంచి వారి భద్రతకు స్కూల్ యాజమాన్యాలే బాధ్యత వహించాలన్నారు. స్కూల్ బస్సు డ్రైవర్లపై నిరంతర పర్యవేక్షణతో పాటు ట్రాఫిక్ వాలంటీర్లు, మార్షల్స్‌ను నియమించాలని సూచించారు.

దేశవ్యాప్తంగా ప్రతి రోజు 45 మంది విద్యార్థులు రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేసిన సజ్జనార్, ట్రాఫిక్ నిబంధనలపై చిన్నప్పటి నుంచే అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. స్కూల్ పరిసరాల్లో పొగాకు ఉత్పత్తుల విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# IS THE BJP ACTING TOO HASTILY IN ITS STRATEGY TO REIN IN THE OPPOSITION?




- BJP's aggression fueled by success in West Bengal
- Developments in Maharashtra serve as a recent example
- Politics surrounding Metro Phase-2 in Telangana
- Revanth's aggressive moves curbed citing regulations
- Strategy to undermine Akhilesh in Uttar Pradesh
- 'Mind-game' politics in Andhra Pradesh
- Measures taken to prevent opposition leaders from gaining political mileage
- BJP facing a crisis in Karnataka
- Shivakumar's aggressive political manoeuvres




HYDERABAD, NETHIDHATHRI : There are divergent views in national politics regarding whether the BJP is taking a wrong path by weakening or fracturing opposition parties. Critics argue that the absence of a strong opposition weakens the democratic system. Allegations are being made that agencies like the ED and CBI are being used to intimidate opposition leaders. There is criticism that strategies are being employed to undermine regional identities and local leaderships. Some believe that inducting leaders from other parties erodes political morality. However, the BJP maintains that dynastic and family-based politics are obstacles to the nation's progress and asserts that its goal is to put an end to them. The BJP maintains that opposition parties are weakening due to their own failures and internal infighting, while also pointing out that investigative agencies are taking action solely against those involved in corruption; the party believes that having a strong, stable government at the Centre enhances India's global stature. Political analysts view the BJP's strategies—or "political games"—to fragment or weaken regional parties in states like Maharashtra, Madhya Pradesh, West Bengal, and Uttar Pradesh (specifically the Samajwadi Party) from two distinct perspectives. While critics perceive this as an attempt to create an "opposition-free India," BJP supporters justify these moves as necessary steps toward stable governance and a stand against dynastic politics.

**Maharashtra**

Under "Operation Kamal," the BJP strategically undermined the Maha Vikas Aghadi (MVA) alliance in Maharashtra by splitting the Eknath Shinde faction from the Shiv Sena (UBT) and the Ajit Pawar faction from the NCP. Reports suggesting that a majority of MPs from the Uddhav Thackeray-led Shiv Sena (UBT) are prepared to switch to the ruling Shinde faction are causing political tremors. The primary objective behind this move is to erode Shiv Sena's core base by aligning Bal Thackeray's Hindutva legacy with their own alliance, thereby positioning the BJP as the dominant political force in the state.

**Madhya Pradesh**

In 2020, the BJP seized power by toppling the Kamal Nath government, successfully winning over Congress MLAs led by Jyotiraditya Scindhia. The BJP's strategy—attracting strong young leaders dissatisfied with rival parties to deal an irreparable blow to the opposition, both morally and numerically—proved successful here.

**West Bengal**

The BJP achieved a massive victory over the Mamata Banerjee-led TMC in the West Bengal Assembly elections, bringing about a historic shift. Dealing a major blow to Mamata Banerjee, around 20 TMC MPs broke away to pledge their support to the NDA alliance. By leveraging the Hindutva agenda and corruption allegations (such as the RG Kar hospital incident) at the grassroots level, the BJP is garnering support from TMC MPs through indirect means to bolster the NDA's strength nationally.


**Uttar Pradesh**

Following developments in Maharashtra and Bengal, NDA alliance partners (such as OP Rajbhar) are now alleging that the Akhilesh Yadav-led Samajwadi Party (SP) is also heading towards a major split. Analysts believe the BJP's strategy is to damage the SP's reputation ahead of the 2027 UP elections by aggressively propagating the narrative of internal turmoil within the party. However, SP leaders are dismissing these allegations.



**Politics Surrounding Metro Phase-2 in Telangana**

An intense political tussle is unfolding between the BJP and the Congress government in Telangana over the Hyderabad Metro Phase-2 expansion. Rs. Both parties are leveraging this proposed 122.9-kilometer project—estimated to cost ₹38,595 crore—for their own political gain and to claim credit. A low-interest loan sanctioned via the Indian Railway Finance Corporation (IRFC)—with an initial tranche of ₹1,461 crore—intended for the Telangana government to take over Metro Phase-1 from L&T and for the Phase-2 expansion, stalled in June. Instead of outright rejecting the project, the Centre raised technical issues and conditions, demanding clarity on loan repayments, management, and operations and maintenance (O&M), which has caused delays. As Chief Minister Revanth Reddy noted, the Metro Phase-2 expansion routes fall within the constituencies of four BJP MPs: Secunderabad (Kishan Reddy), Malkajgiri, Chevella, and Medak. While the Centre has agreed in principle to fund 50% of the project, Union Minister G. Kishan Reddy insists that the project be executed through a joint committee comprising both Central and State representatives to prevent the Congress government from claiming sole credit. Meanwhile, Telangana BJP President N. Ramchander Rao alleges that the Congress government has failed to submit a proper preliminary feasibility report or a Detailed Project Report (DPR) to the Centre. The BJP's strategy is to put the Congress on the defensive by convincing the public that Revanth Reddy is spreading false propaganda against the Centre merely to mask his administration's failures and a lack of funds. While the Congress alleges that the Centre—which swiftly released funds for metro projects in Ahmedabad, Visakhapatnam, and cities in Uttar Pradesh—is creating hurdles for Hyderabad, the BJP defends its stance by asserting that it has never been unfair to Telangana. The BJP points to the substantial funding provided for highways and the MMTS (Phase-2) project, maintaining that its actions regarding the metro are strictly in accordance with regulations. The Congress government argues that the Centre is stifling Hyderabad's development despite the presence of BJP MPs, and demands that if the Centre is unwilling to partner in the project, it should simply issue a No Objection Certificate (NOC) so the state can complete it entirely with its own funds. Conversely, the BJP insists that the Congress government lacks the know-how to properly submit project proposals and maintains that it will only proceed if there is clarity regarding the debt liabilities of Phase-1 and if officials are deputed to a joint committee. By leveraging "statutory regulations and financial controls," the BJP is effectively stalling the project to prevent the Revanth Reddy government from gaining political mileage by completing it independently. Meanwhile, the state government is playing a political game by capitalizing on the sentiment of "discrimination against Telangana."




**A Distinct Political Approach towards Andhra Pradesh**

Political analysts view the BJP's strategic political approach regarding Andhra Pradesh Chief Minister and TDP chief N. Chandrababu Naidu as a unique equation. Although Chandrababu is a key partner in the NDA alliance at the Centre, the BJP is making highly strategic moves with its long-term political interests in mind. Recently, regarding the allocation of vacant Rajya Sabha seats from AP, the BJP—led by state president PVN Madhav—had aspired to secure one seat. Despite relying on Chandrababu's support at the Centre, the TDP prioritized its own candidates (such as Sana Satish Babu) within the state and denied the Rajya Sabha seat to the BJP. This indicates that while the BJP is exerting pressure, Chandrababu is taking care not to lose his grip on power. The bond between Pawan Kalyan and Chandrababu in AP is very strong. Meanwhile, the BJP's national leadership maintains a direct, special relationship with Pawan Kalyan. There is a view that the BJP is utilizing Pawan Kalyan as a balancing force to prevent Chandrababu from making unilateral decisions or leaving the alliance in the future. Although assurances were given to provide funds for the construction of the Amaravati capital and the Polavaram project through the Union Budget, the release of these funds is being staggered in phases; releasing a massive amount of funds all at once would grant Chandrababu immense, unassailable political mileage. Therefore, the BJP's strategy is to ensure Chandrababu remains constantly dependent on Delhi by retaining control over the purse strings. Chandrababu has fully supported the Central government's upcoming nationwide bill on the delimitation of constituencies; the BJP aims to leverage any future increase in seats to expand its own strength in Andhra Pradesh. While currently backing Chandrababu's leadership, the BJP's long-term strategy involves "Operation South"—an initiative to position itself as the "kingmaker" in the state by the 2029 elections. Even though Chandrababu has significantly weakened the YSRCP within the Assembly, BJP leaders at the Centre have not completely shut the door on Jagan; keeping the YSRCP alive as an alternative behind the scenes is a "mind game" played by Delhi's leadership to exert pressure on Chandrababu or keep him in check. Conversely, Chandrababu's strategy focuses on securing maximum funds and packages for the state by acting as a kingmaker at the Centre, while simultaneously ensuring the TDP retains its grip on the state to pave the way for Lokesh's future leadership. The BJP aims to utilize Chandrababu's support for its own survival while preventing him from becoming too powerful, ultimately seeking to diminish the influence of regional parties and lay the groundwork for the BJP's "lotus" to bloom independently in Andhra Pradesh. For now, the relationship between Chandrababu and the BJP is one of "politics based on mutual necessity." Just as much as Chandrababu needs the Centre's support (for Amaravati funds), the Modi government equally needs the support of Chandrababu's MPs. Consequently, while maintaining a friendly stance towards Chandrababu for the time being, the BJP is executing a "silent game plan" behind the scenes to expand its own empire in Andhra Pradesh.




**The 'Reverse Game' in Karnataka**

Turning to Karnataka, senior leaders within the BJP itself have raised a banner of revolt against the leadership of State BJP President B.Y. Vijayendra (son of Yediyurappa). The party is grappling with a severe internal crisis as these seniors demand his removal. Seizing this opportunity, the ruling Congress party is attempting to woo some BJP MLAs to its side. Following directives from the Congress high command, Chief Minister Siddaramaiah resigned from his post. Subsequently, D.K. Shivakumar—known as a 'troubleshooter'—was sworn in as the new Chief Minister of Karnataka. A recent development is that the Congress party is now moving to secure a majority of seats in the ongoing Rajya Sabha and Legislative Council elections, leveraging its numerical strength in the Assembly.

The political chess game being played by the BJP underscores the fact that, in Indian politics, "power equations and electoral victories" have become the ultimate objectives, superseding ideology. It is evident that these developments have placed the opposition 'INDIA' alliance in a defensive position.

# పోక్సో కేసు నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష, 20,000/- జరిమానా విధించిన ములుగు న్యాయస్థానం

**బాధితురాలికి 10 లక్షల నష్ట పరిహారం అందించాలని తీర్పు... కేసు దర్యాప్తు అధికారులను, కోర్టు లైజనింగ్ అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ కేకన్ సుధీర్ రామ్నాథ్, ఐపీఎస**



**మంగపేట, నేటిధాత్రి:** ములుగు జిల్లా పోక్సో ప్రత్యేక న్యాయస్థానం (Fast Track POCSO Court) లో నేడు జరిగిన విచారణలో న్యాయస్థానం అత్యంత కీలక తీర్పును ప్రకటించారు. 2023లో మంగపేట పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన క్రైమ్ నంబర్ 35/2023 కేసులో నిందితుడికి 20 సంవత్సరాల కఠినకారాగార జైలు శిక్ష, 20000/- విధించబడింది. దానితో పాటు బాధితురాలికి 10 లక్షల రూపాయల నష్టపరిహారం అందించాలని తీర్పునిచ్చారు. కేసు వివరాలు:SC.No.19/2023, Cr.No.: 35/2023 U/Sec: 366(A), 376AB,376(2)(n) IPC మరియు sec3(1)(w)(i)(ii), 3(2)(va) SC/ST act, sec 9 of POCSO Act.

**నిందితుడు:** కన్నెబోయిన సమ్మయ్య S/o వీరయ్య, వయసు :35 సంవత్సరాలు,కులం: గొల్ల/యాదవ్,వృత్తి: కూలి రెసిడెన్స్: కమలాపురం గ్రామం, మంగపేట మండలం, ములుగు జిల్లా నిందితుడు పోక్సో కేసులో దోషిగా తెలినందున న్యాయమూర్తి వా.ఎ.ా. సూర్య చంద్రకళ నిందితునికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు రూ. 20,000/- జరిమానా విధిస్తూ ఖ/ా 235(2) జతీూజ ప్రకారం తీర్పు ప్రకటించారు.కాగా కేసు విచారణలో దర్యాప్తు అధికారిగా ఉన్న దర్యాప్తు అధికారి సిరిశెట్టి సంకీర్త్ ఐపిఎస్ ని, కోర్ట్ మానిటరింగ్ ఆఫీసర్ డి ఎస్ పి కిషోర్ కుమార్, కోర్ట్ లైసనింగ్ అధికారి ఎస్ ఐ నాగరాజు, కోర్ట్ సి డి ఓ మౌనిక ను ఎస్ పి అభినందించారు.మైనర్ పిల్లలపై నేరాలకు పాల్పడితే ఊక్షించేది లేదు. భాధితులకు న్యాయం కల్పించడానికి పోలీసు వ్యవస్థ ఎల్లప్పుడూ ఉంట్టుంది ఇలాంటి నేరాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం అని అన్నారు.

# మర్రిగడ్డ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, నోటు బుక్కులు, టై మరియు బెల్ట్ లు పంపిణీ



**చందుర్తి, నేటిధాత్రి:** ప్రాథమిక పాఠశాల మర్రిగడ్డ లో ఈ రోజు జరిగిన ప్రత్యేక సమావేశంలో విద్యార్థులకు పుస్తకాలు, నోటు బుక్కులు, టై మరియు బెల్ట్ లు ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ శ్రీమతి మనీషా శ్రీనివాస్ రెడ్డి, మరియు విద్యాధికారి ఓరుగంటి వినయ్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేయడమైనది. విద్యార్థులు బాగా చదువుకొని గొప్పవారుగా ఎదగాలని,ప్రతిరోజూ పాఠశాలకు వచ్చి జ్ఞానాన్ని పొందాలని అతిథులు కోరారు.

ఈ కార్యక్రమములోగ్రామ సర్పంచ్ శ్రీమతి మనీషా శ్రీనివాస్ రెడ్డి ,మండల విద్యాధికారి శ్రీ ఓరుగంటి వినయ కుమార్, ప్రధానోపాధ్యాయులు గడప రఘుపతిరావు ఉపాధ్యాయులు బండ శంకర్ మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# 'వంటా-వార్పుతోనే స్వరాష్ట్రం సాధ్యమైంది' - శనిగరపు శ్రీనివాస్



**మొగుళ్లపల్లి, నేటిధాత్రి:** తెలంగాణ ఉద్యమంలో చారిత్రక ఘట్టంగా నిలిచిన 'వంటా-వార్పు'కు 15 ఏళ్లు పూర్తయిన సందర్భంగా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో శుక్రవారం సమావేశంలో ఉద్యమ చరితను గుర్తు చేశారు .ఈ సందర్భంగా కేటీఆర్ యువసేన మండల అధ్యక్షులు, తెలంగాణ ఉద్యమకారుడు శనిగరపు శ్రీనివాస్ మాట్లాడుతూ, "2011 జూన్ 19న ఊరూ-వాడా ఒక్కటై హైదరాబాద్ రోడ్లపైనే వండి, తిని తమ ఆకాంక్షను చాటారు. కులమతాలకు, పార్టీలకు అతీతంగా తెలంగాణను ఏకం చేసిన వంటా-వార్పుతోనే స్వరాష్ట్రం సాధ్యమైంది" అని అన్నారు. 2011-12లో జరిగిన సకల జనుల సమ్మెలో భాగంగా చేపట్టిన వంటా-వార్పు, మిలియన్ మార్చ్, రైలు రోకో లాంటి కార్యక్రమాలు కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర ఒత్తిడి తెచ్చాయని ఆయన గుర్తు చేశారు. 42 రోజుల సకల జనుల సమ్మె వల్ల రాష్ట్ర ఖజానాకు సుమారు ?10,000 కోట్లకు పైగా నష్టం వాటిల్లింది. దీంతో కేంద్రం తెలంగాణపై స్పష్టమైన నిర్ణయం తీసుకోక తప్పలేదు."ఆ రోజు ప్రజల ఐక్యత ప్రపంచానికి తెలిసింది. అమరవీరుల త్యాగాలు, వేలాది మంది కార్యకర్తల పోరాటం వల్లే 2014లో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించింది" అని శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆ స్ఫూర్తిని నేటి యువత కొనసాగించాలని, ఉద్యమ చరిత్రను భావితరాలకు అందించాలని ఆయన పిలుపునిచ్చారు.

# వనపర్తి లో మణిద్వీప వర్ణన మంగళ గౌరీ పూజలో మాజి మంత్రి నిరంజన్ రెడ్డి



**వనపర్తి, నేటిధాత్రి:** వాసవి వనితా క్లబ్ అధ్యరము లో 333 మహిళలు మంగళ గౌరీ పూజలో పాల్గొన్నారు ఈసందర్భంగా పూజలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు ఈసందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ వాసవి క్లబ్ వాసవి వనితా క్లబ్ ఆర్యవైశ్యల ఆధ్వర్యములో భక్తి శ్రద్ధలతో నెలరోజులపాటు తమ స్వగృహాలలో మణిద్వీప వర్ణన




పారాయణం"చేసుకొని నేడు మంగళగౌరి దేవి సామూహిక కుంకుమార్చన,అభిషేక పూజలు దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ నిర్వహించ డము పట్ల వారిని అభినందించారుప్రజలు సౌభాగ్యంగా, సుభిక్షంగా, ఆయురారోగ్యాలతో, అష్టాయిశ్వర్యలతో ఉండాలని మహిళలు మణిద్వీప వర్ణన పారాయణ గౌరీదేవి కుంకుమార్చన అభిషేక పూజలు నిర్వహించడం అభినందనీయమని,ఆర్యవైశ్య సామాజిక సేవా సమితి ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సామాజిక సేవలో భాగస్వామ్యులు కావడం నిజంగా అభినందనీయం అని అన్నారు వాసవి క్లబ్ వనిత క్లబ్ వారు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డిని సన్మానించారు ఆర్యవైశ్య సహాయనిది చైర్మన్ గట్టు శశి జిల్లా ఆర్యవైశ్య సంఘము అధ్యక్షులు ఇటుకూరి బుచ్చయ్య కొత్ర రామకృష్ణ సహాయనిది వైస్ చైర్మన్ కొండూరు మంజుల పురుషోత్తం కొంప రజితసురేష్ ,రాధిక ,ప్రశాంతి,,రాఘవేంద్ర,హరీష్,కార్తీక్ లను మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి సన్మానించారుమంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పెళ్ళిరోజు సందర్భంగా ఆర్యవైశ్య మహిళలు శుభాకాంక్షలు తెలిపారు నిరంజన్ రెడ్డి గారి వెంట వాకిటి.శ్రీధర్, పలుస.రమేష్ గౌడ్, నందిమల్ల.అశోక్,నాగన్న యాదవ్ దేవర్ల.నరసింహ,చిట్యాల.రాము తదితరులు ఉన్నారు.

# కలెక్టర్ కు సీతారాముల తలంబ్రాలు ఇచ్చిన పూరి సురేష్



**వనపర్తి, నేటిధాత్రి:** వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి కి శ్రీ వాసవి సేవా సమితి జాతీయ అధ్యక్షుడు పూరి సురేష్ శెట్టి మర్యాదపూర్వకంగా కలిసి భద్రాచల సీతారాముల కల్యాణ తలంబ్రాలు ఇచ్చామని పూరి సురేష్ ఒక ప్రకటన లో తెలిపారు ఈ సందర్భంగా కలెక్టర్ ఆదర్శ సురభి సురేష్ శెట్టిని అభినందించారు

# స్పెషల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్‌గా దాస్యం రంగనాథ స్వామి నియామకం



**నర్సంపేట, నేటిధాత్రి:** వరంగల్ జిల్లా ఎక్సైజ్ మరియు ఫస్ట్ అడిషనల్ జ్యూడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టుకు స్పెషల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్‌గా న్యాయవాది దాస్యం రంగనాథ స్వామి నియమితులయ్యారు. ఈ మేరకు ఇటీవల హైకోర్టు ఉత్తర్వులు జారీ చేయగా, జిల్లా ప్రధాన న్యాయమూర్తి నిర్మల గీతాంబ ఆయనకు నియామక ప్రొసీడింగ్స్ అందజేశారు.రంగనాథ స్వామి ఈ పదవిలో ఒక సంవత్సరం పాటు విధులు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయమూర్తి మాట్లాడుతూ, పెండింగ్‌లో ఉన్న కేసులను లోక్ అదాలత్ ద్వారా త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా ఈ నెల 20న తేదీ శనివారం నిర్వహించనున్న లోక్ అదాలత్‌లో ఎక్కువ సంఖ్యలో కేసులు పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నర్సంపేట బార్ అసోసియేషన్‌కు చెందిన సీనియర్, జూనియర్ న్యాయవాదులు దాస్యం రంగనాథ స్వామిని అభినందిస్తూ, ఆయన నియామకంపై హర్షం వ్యక్తం చేశారు. అలాగే న్యాయ సేవల్లో మరింత సమర్థవంతంగా పనిచేసి ప్రజలకు న్యాయం అందించాలని ఆకాంక్షించారు.

# దేశం కోసం జీవితాన్ని త్యాగం చేసిన రాహుల్ గాంధీ మొగుళ్లపల్లిలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**మొగుళ్లపల్లి,నేటిధాత్రి:** కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారంఘనంగా నిర్వహించారు. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు 4,080 కి.మీ భారత్ జోడో యాత్ర, మణిపూర్ నుంచి ముంబై వరకు భారత్ జోడో న్యాయ్ యాత్ర చేపట్టి ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్న రాహుల్ గాంధీ, దేశ రాజకీయాల్లో యువతకు, బడుగు బలహీన వర్గాలకు భరోసాగా నిలిచారు. రైతులు, నిరుద్యోగులు, మహిళల హక్కుల కోసం పార్లమెంటులో గళం వినిపిస్తున్న ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి స్థానికులకు, స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాహుల్ గాంధీ చేపట్టిన యాత్రలు దేశంలో సరికొత్త ఆశలు నింపాయని, ప్రజాస్వామ్యం, లౌకికత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేస్తున్న పోరాటం యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. రాహుల్ గాంధీ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండి దేశానికి మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆకుతోట కుమార్ స్వామి, గ్రామ శాఖ అధ్యక్షులు క్యాతరాజు రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బండి సుదర్శన్ గౌడ్, సర్పంచులు, ఉప సర్పంచులు, సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ సభ్యులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తహసిల్దారును వెంటనే నియమించి పరిపాలనపై అప్రమత్తంగా ఉండాలి..



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండలం కేంద్రంలో స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ముందర. పౌర సంక్షేమ శాఖ సమితి అధ్యక్షుల. ఆధ్వర్యంలో నిసన వ్యక్తం చేస్తూ సంబంధిత అధికారులకు విన్నవించారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ. ప్రజల సౌలభ్యం కొరకు మండల వ్యవస్థ అనేది ముఖ్యమైనదని ఇంత ముఖ్యమైన వ్యవస్థ నీరు కారిపోతున్నదని. రెండు నెలలుగా తాసిల్దార్ లేదు అని ఈరోజు తహసిల్దార్ ఇన్చార్జిగా ఉన్న సూపరింటెంట్ అధికారి కూడా లేదు అని. 30. గ్రామాలకు మండలం గా ఉన్న తంగళ్ళపల్లి.కి తహసిల్దార్ లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని. అలాగే కెసిఆర్ కాలనీలో పానీ పూరి తిని తీవ్ర అస్వస్థకు గురైన వారు ఇంత ప్రమాదకరమైన సంఘటన జరిగితే ఈ విషయం కలెక్టర్కు రిపోర్ట్ ఇచ్చేవారు కూడా లేరని. ముందే సిబ్బంది కొరత అందులో తహసిల్దార్ లేదు అని ప్రజల అవసరాలు ఎలా తిరుగుతాయని. వెంటనే రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని ఖాళీగా ఉన్న తహసిల్దార్. పోస్టును వెంటనే భర్తీ చేయాలని. మండల ప్రజలకు. ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు అందుబాటులో ఉండే లా. చొరవ తీసుకొని వెంటనే పోస్టును భర్తీ చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వ అధికారులకు పై అధికారులకు రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గారికి విన్నవించడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో. సిరిసిల్ల పౌర సంక్షేమ సమితి అధ్యక్షులు బియ్యం కార్ శ్రీనివాస్. సహాయ కార్యదర్శి కుసుమ గణేష్. కోశాధికారి చిప్ప దేవదాస్. సభ్యులు పసుపు నూరి సూర్యప్రకాష్. జానో జాగో. కేంద్ర కమిటీ మెంబర్ ఎండి మహారాజ్. తదితరులు పాల్గొన్నారు

# 20న రైతులఖాతాల్లోకి పీఎం కిసాన్ నిధులు బీజేపీ మండల ప్రధాన కార్యదర్శికృష్ణారెడ్డి



**మొగుళ్లపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో గురువారం బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి అరికాంతపు కృష్ణారెడ్డి ప్రకటన విడుదల చేశారు కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని ఆయన స్పష్టం చేశారు.ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి 23వ విడత కింద జూన్ 20, 2026న దేశవ్యాప్తంగా 9 కోట్లకు పైగా రైతుల ఖాతాల్లోకి ?2,000 చొప్పున జమ చేయనున్నట్లు కేంద్రం ప్రకటించడాన్ని ఆయన స్వాగతించారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి సరిగ్గా ముందు ఈ నిధులు విడుదల కావడం రైతులకు పెద్ద ఊరట అని అన్నారు."2019 నుంచి ఇప్పటివరకు పీఎం కిసాన్ ద్వారా ఒక్కో రైతు కుటుంబానికి ?38,000 వరకు నేరుగా అందించాం. మధ్యవర్తులు, అవినీతికి తావు లేకుండా ఐదీ ద్వారా నేరుగా ఖాతాల్లోకే డబ్బు వేస్తున్న ఏకైక ప్రభుత్వం బీజేపీదే" అని కృష్ణారెడ్డి ఉద్ఘాటించారు.మొగుళ్లపల్లి మండలంలో చాలామంది రైతులు ఈ పథకం కింద లబ్ధి పొందుతున్నారని తెలిపారు. గత మార్చి 13న 22వ విడత కింద జిల్లాలో 1.2 లక్షల మంది రైతులకు నిధులు అందాయని గుర్తుచేశారు.అర్హులైన ప్రతి రైతు వెంటనే వఖ్జ పూర్తి చేసుకోవాలని, భూమి వివరాలను అప్డేట్ చేసుకోవాలని ఆయన కోరారు. సాంకేతిక సమస్యలు ఉంటే మండల వ్యవసాయ అధికారి కార్యాలయాన్ని లేదా సమీప మీ-సేవ కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. కొత్తగా నమోదు చేసుకోవాలనుకునే రైతులు http://pmkisan.gov.in లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.కేంద్రం ఇస్తున్న కిసాన్ క్రెడిట్ కార్డు, పంటల బీమా, నానో యూరియా వంటి పథకాలను కూడా రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్రంతో కలిసి రైతులకు అదనపు సాయం అందించాలని ఆయన డిమాండ్ చేశారు..

# వనపర్తి జిల్లాలో ప్రైవేటు పాఠశాలలు విద్యార్థుల నుండి

**ఫీజుల దోపిడీని అరికట్టాలి కలెక్టర్ కు ఫిర్యాదు**



**వనపర్తి, నేటిధాత్రి:** వనపర్తి జిల్లాలో వనపర్తి పట్టణంలో ప్రవేట్ పాఠాశాలలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేయాలని తెలంగాణ జనసమితి జిల్లా అధ్యరము లో వినతిపత్రం అందజేశారు విద్యాసంవత్సరం ప్రారంభమైన సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న పలు ప్రైవేటు పాఠశాలల ఇంటర్ డిగ్రీ పి జి యాజమాన్యాలు రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలను రూల్స్ పాటించ కుండ అడ్డగోలుగా ఫీజులు పెంచుతున్న రని పేర్కొన్నారు సామాన్య, మధ్యతరగతి తల్లిదండ్రులపై ఆర్థిక భారం పడుతోంది.పాఠశాలల ప్రాంగణాల్లోనే పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫారాలు, టై, బెల్టులను మార్కెట్ ధరల కంటే రెట్టింపు ధరలకు విక్రయిస్తూ విద్యను పూర్తి వ్యాపారంగా మార్చివేశార ని బు క్కులకు రశీదులు ఇవ్వకుండా అడ్మిషన్ల పేరుతో, డొనేషన్ల లంచాలు తీసుకొని వేల వేలు రూపాయలు వసూలు చేస్తూ పేద కుటుంబాల నడ్డి విరుస్తున్నారు. విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే ప్రైవేటు విద్యాసంస్థలు రెచ్చిపోతున్నాయని ప్రజలు తెలంగాణ జన సమితి దృష్టి కి తెచ్చారని అన్నారు జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు పాఠశాలల్లో కాలేజీలలో ఫీజుల నియంత్రణకు గాను విద్యాశాఖ అధికారులతో ప్రత్యేక తనిఖీ కమిటీలను టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయాలి రాష్ట్ర ప్రభుత్వ జీవోలను నిబంధనలను ఉల్లంఘించి అక్రమంగా ఫీజులు వసూలు చేస్తున్న స్కూల్ కాలేజీ ల యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ నుకోరారు.కార్యక్రమంలో తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు ఎం ఖాదర్ ఫాష శాంతారామ్ నాయక్‌రతన్ నాయక్ దశరథ తదితరులు పాల్గొన్నారు

# ఆకాశం వైపు.. రైతన్న చూపు



**వానాకాలం సాగుపై నీలి నీడలు.... పైపులు, స్ప్రింక్లర్లతో నీళ్లు....**

**శాయంపేట, నేటిధాత్రి:** శాయంపేట మండలంలోని రైతులు వానమ్మ వానమ్మ వానమ్మ ఒకసారి అన్న వచ్చి పోవే వానమ్మ అని పాడుకునే పరిస్థితిలు వచ్చాయి మృగశి ర కార్తె చివరి దశకు రావడం వానకాలం సాగుపై నీలి నీడ లు కమ్ముకున్నాయి ఆందోళన కలిగి స్తున్నాయి వాతావరణశాఖ అంచనాలకంటే ముందుగానే నైరుతి రుతుపవనాలు ప్రవే శించడం,విస్తరించడంలో రైతులు సంబరపడ్డారు అయితే అది ఆరంభంగానే మారింది గత 15 రోజుల నుంచి వర్షాలు కురియడం లేదు భానుడి భగభగలు సెగలు కక్కిస్తున్నాయి రైతులకు ప్రజలకు మళ్ళీ వేసవి కాలం గుర్తొస్తుంది దీంతో వర్షపాతం లేక రైతన్న లకు ఆ పరిస్థితులను ఆం దోళన కలిగిస్తున్నాయి దీంతో ఈసారి కూడా గత సంవ త్సరం మాదిరిగానే వర్షాలు పడతాయని చాలా మంది రైతులు పత్తి మొక్కజొన్న తదితర విత్తనాలను విత్తుకున్నారు వేసిన విత్త నాలు ఎప్పుడూ మొలకెత్తు తాయని రైతులు ఓవైపు భూమి వంక చూస్తూ మరో వైపు వాన కోసం ఆకాశాన్ని ఎదురుచూడా ల్సిన పరిస్థితి ఏర్పడింది.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**రాహుల్ గాంధీ నీ ప్రధానమంత్రిని చేయడమే లక్ష్యం ఎమ్మెల్యే జీఎస్సార్**

**భూపాలపల్లి, నేటిధాత్రి:** శుక్రవారం భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు,పార్లమెంటరీ ప్రతిపక్ష నాయకులు రాహూల్ గాంధీ 56వ జన్మదిన వేడుకలను భూపాలపల్లి పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరైనారు అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు రాహూల్ గాంధీ సంపూర్ణ ఆరోగ్యంతో దీర్ఘాయుష్షుతో ఉండాలని, భవిష్యత్తులో దేశ ప్రధానిగా సేవలందించాలని ఎమ్మెల్యే అన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఐఐటీలు,ట్రిబుల్ ఐటీలు,ప్రధాన ప్రాజెక్టులు,పారిశ్రామిక అభివృద్ధి వంటి అనేక కీలక కార్యక్రమాలు కాంగ్రెస్ పాలనలోనే రూపుదిద్దుకున్నాయని తెలిపారు. పేదలకు భూమి హక్కులు కల్పించడం, పోడు భూములకు పట్టాలు ఇవ్వడం, కార్మిక సంక్షేమ చట్టాలు తీసుకురావడం,జాతీయాకృత బ్యాంకింగ్ వ్యవస్థను బలోపేతం చేయడం వంటి ప్రజా సంక్షేమ కార్యక్రమాలు కాంగ్రెస్ పార్టీ హయాంలోనే అమలయ్యాయని పేర్కొన్నారు.అలాగే దేశ ప్రజల శ్రేయస్సు కోసం గాంధీ కుటుంబం ఎన్నో త్యాగాలు చేసిందని,ప్రజాసేవకు అంకితభావంతో పనిచేస్తూ వస్తోందని ఎమ్మెల్యే తెలిపారు.అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి రాహూల్ గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బట్టు కర్ణాకర్,మున్సిపల్ చైర్మన్ బుర్రకొమురయ్య భూపాలపల్లి టౌన్ ప్రెసిడెంట్ ఇస్లావత్ దేవన్ వైస్ ఛైర్మన్ అంబాల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**భవిష్యత్ తరాలకు దిక్సూచి రాహుల్ గాంధీ..... కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాలబుచ్చిరెడ్డి...**

**శాయంపేట, నేటిధాత్రి:** శాయంపేట మండల కేంద్రం లోని కూడలి వద్ద భవిష్యత్ తరాలకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దిక్సూచి కాంగ్రెస్ పార్టీ మండల అధ్య క్షుడు దూదిపాలబుచ్చిరెడ్డి అన్నారు. రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేసుకున్నా రు. అనంతరం బుచ్చి రెడ్డి మాట్లాడుతూ భావిభారత ప్రధాని రాహుల్ గాంధీ కన్యా కుమారి నుండి కాశ్మీర్ దాక జోడోయాత్ర చేసి దేశాన్ని సం ఘటితం చేశారని , యూపీఏ హయాంలో రెండుసార్లు ప్రధా ని పీఠాన్ని అధిరోహించే అవ కాశం వచ్చినప్పటికీ తృణప్ర యంగా పదవిని వదులుకు న్న త్యాగశీలి కొనియాడారు. దేశంలోని బడుగు బలహీన వర్గాల ప్రజలకు సమాన హ క్కులు, అవకాశాలు కల్పించా లని ఉద్దేశంతో కులగణన అనే అంశాన్ని తీసుకువచ్చిన గొప్ప నాయకుడని అన్నారు. సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యమని, రాబోవు రోజుల్లో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త రాహుల్ గాంధీని ప్రధాని చేయడానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో నాయకులు వైనాల కుమా రస్వామి, నిమ్మల రమేష్, దుబాసి కృష్ణమూర్తి వైద్యుల వెంకటరాజిరెడ్డి, సర్పంచ్ గజ్జి ఐలయ్య, మామిడిపల్లి సాంబయ్య నాయకులు బాసని రవి, జగన్, లాడే రాజ్ కుమార్, మారపెల్లి రాజేందర్, మసికే కుమార్, వడ్డేపల్లి శ్రీను, వీరన్న పాల్గొన్నారు.

# తంగళ్ళపల్లి మండలం పలు గ్రామాలలో ప్రభుత్వ ఆదేశాల మేరకు తనిఖీలు.





**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండలం పలు గ్రామాలలో ప్రభుత్వ అధికారుల ఆదేశానుసారం టిఫిన్ సెంటర్లు బిర్యాని సెంటర్లు స్వీట్ హౌస్.హోటల్ పానీపూరి సెంటర్లపై తనిఖీలు నిర్వహిస్తూ. శుభ్రతతో కూడిన నాణ్యమైన ఆహార పదార్థాలు అందించాలని. పరిసరాలు శుభ్రంగా ఉంచాలని. సూచి శుభ్రతతో కూడిన. నాణ్యమైన ఆహార పదార్థాలు అందించాలని. ఏమైనా లోపాలు ఉంటే సరిచూసుకోవాలని. అధికారుల ఆదేశానుసారం పానీపూరి సెంటర్లను సీజ్ చేశామని. ఆహార నాణ్యత లోపాలు గుర్తిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని. అలాగే తంగళ్ళపల్లి మండల కేంద్రంలో పలు టిఫిన్ సెంటర్ లపై గ్రామపంచాయతీ కార్యదర్శి సమీర్ ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టి ప్రతిరోజు పరిశుభ్రమైన ఆహార పదార్థాలు వండాలని హోటల్లో పరిశుభ్రంగా ఉంచాలని. హోటల్ యజమానులకు సంబంధిత అధికారులచే నోటీసులు ఇవ్వడం జరిగిందని. ప్రభుత్వ అధికారులు మాట్లాడుతూ జిల్లెల్ల గ్రామంలోని. 9. టిఫిన్ సెంటర్లపై. సీట్ హౌస్ లపై పానీ పూరి సెంటర్లపై తనిఖీలు నిర్వహించడం జరిగిందని. తద్వారా నిర్వాహకులు వినియోగదారులకు నాణ్యతమైన . పరిశుభ్రమైన ఆహార పదార్థాలు అందించాలని. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని. లేనియెడల సంబంధిత అధికారులు తనిఖీలు దాడులు నిర్వహించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని. అలాగే. పానీపూరి సెంటర్లను సీజ్ చేయడం జరిగిందని. మండలంలో కొన్ని గ్రామాలలో టిఫిన్ సెంటర్ నిర్వాహకులకు. ప్రభుత్వ ఆదేశానుసారం తనిఖీలు నిర్వహించి నోటీసులు ఇవ్వడం జరిగిందని. ఎవరైనా నిబంధనలు ఉల్లగించినచో. ప్రజలకు వారి ప్రాణాలకు. హాని కలిగించే వాతావరణం ఉండకూడదని అన్ని పరిశుభ్రంగా ఉండాలని ప్రభుత్వ ఆదేశానుసారం ఆదేశాలు జారీ చేయడం జరిగిందని. ప్రజలందరూ కూడా అప్రమత్తంగా ఉండాలని. సందర్భంగా తెలియజేస్తూ. ప్రభుత్వ ఆదేశానుసారం నిబంధనలను అధిగమిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇట్టి తనిఖీల కార్యక్రమంలో జిల్లెల్ల పంచాయతీ సెక్రెటరీ అకారపూరవీందర్. పరిపాలన అధికారి మల్లారం అర్జున్. శ్రీనివాస్. వి ఆర్ ఏ. పిట్టల రవి. తంగళ్ళపల్లి పంచాయతీ కార్యదర్శి సమీర్. సంబంధిత అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దశ దిన కర్మ లకు శ్రీ రామకృష్ణ సేవా ట్రస్ట్ చైర్మెన్ బాడిశ నాగరమేష్ ఆర్థిక సహాయం

**బ్రాహణ పల్లి,దోమెడ గ్రామాలకు చెందిన బాధిత కుటుంబాలకు సహాయం**



**మంగపేట, నేటిధాత్రి:** మంగపేట మండలం బ్రాహ్మణపల్లి గ్రామం లో ఇటీవల అనారోగ్యం తో మరణించిన వాడే పాపారావు కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి దశ దిన కర్మల నిమిత్తం 4 వేల రూపాయల ను ఆర్థిక సహాయాన్ని,అదేవిధంగా దోమెడ గ్రామానికి చెందిన ఇర్ప భూషణం ఇటీవల అనారోగ్యం తో మరణించగా వారి నివాసానికి వెళ్లి దశ దిన ఖర్మల నిమిత్తం 4000/- రూపాయలు మరియు 25 కేజీ ల బియ్యం ను బిఆర్ఎస్ ములుగు జిల్లా నాయకులు బాడిశ నాగరమేష్ వారి యొక్క శ్రీ రామకృష్ణ సేవా ట్రస్ట్ ద్వారా బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ ఆపద లో ఉన్న పేదవాడికి సాయం చేయడం కోసం ముందుకు వస్తున్న శ్రీ రామకృష్ణ సేవా ట్రస్ట్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వైస్ చైర్మన్ బాడిశ నవీన్,ట్రస్ట్ సభ్యులు మునిగేల మహేష్,బ్రాహ్మణ పల్లి బిఆర్ఎస్ గ్రామకమిటీ అధ్యక్షుడు పాండా శ్రీను, దోమెడ గ్రామ కమిటీ అధ్యక్షుడు పండా శ్రీను,తిమ్మాపురం గ్రామ కమిటీ అధ్యక్షుడు కొమరం పుల్లారావు స్థానిక బిఆర్ఎస్ నాయకులు బాడిశ నర్సింహారావు,మేకల పుల్లారావు,ఎండి సద్దాం,జాడి నర్సింహారావు,మేకల సాంబశివరావు,కల్తీ అశోక్,బాడిశ.రమేష్,కుర్సం ముత్తయ్య,గ్రామ పెద్దలు కల్తీ నర్సింహారావు,వాడే నాగయ్య,మోడెం దయాకర్,బాడిశ రామ్మూర్తి వాగబోయినదుర్గం గణేష్,ఎస ముస్తఫా,మేకల సందీప్,పాపయ్య,కోర్సా రామారావు,కొమరం లింగయ్య మహిళలు కుర్సం ఇంద్రమ్మ,పండా రమాదేవి,మోడెం అమరావతి,బాడిశ జయమ్మ,తొలెం పొట్టక్క మరియు సోషియల్ మీడియా వారియర్ మునిగేల నరేష్ తదితరులు పాల్గొన్నారు

# సర్పంచ్ ఆధ్వర్యంలో .12. మంది విద్యార్థులు చేరిక.



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండలం చీర్లవంచ గ్రామంలో స్థానిక సర్పంచి ఆధ్వర్యంలో విద్యార్థులను చేర్పించడం జరిగింది. ఈ సందర్భంగా. బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో గ్రామ సర్పంచ్ గుర్రం అనసూయ మహేందర్ ఆధ్వర్యంలో 12 మంది విద్యార్థులను. పాఠశాలలో చేర్పించడం జరిగిందని తెలియజేస్తూ. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రభుత్వ బడిబాట కార్యక్రమంలో ప్రతి గ్రామంలో పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటూ. ఆదర్శంగా నిలవాలని పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం అందిస్తున్న అనేక పథకాలు వినియోగించుకుంటూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వం విద్యా బోధన అందిస్తుందని విద్యార్థుల పిల్లల తల్లిదండ్రులు అందరూ వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తూ. ప్రతి గ్రామంలో ప్రజలందరూ ఆదర్శంగా నిలవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో. ఉపసర్పంచ్ బోయిని తిరుపతి. హెడ్మాస్టర్ క్రాంతి లాల్ ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బొల్లం అక్షయ కు అభినందనల వెల్లువ

**రేవా జిల్లా అధ్యక్షులు మరియు పి ఆర్ టి యు టి ఎస్, మహబూబాబాద్ జిల్లా మాజీ అధ్యక్షులు: సంకా బద్రినారాయణ....**



**మహబూబాబాద్, నేటిధాత్రి:** ఇటీవల వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో జిల్లాలో 589 / 600 లకు మహబూబాబాద్ జిల్లాలో ఉత్తమ మార్కులు సాధించిన బొల్లం అక్షయని జిల్లా అధ్యక్షులు సంకా బద్రినారాయణ శాలువా మరియు బహుమతితో ఘనంగా సన్మానించి అభినందించారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఉండాలని ఆశీర్వదించారు. అక్షయ తల్లిదండ్రులు సుశీల, శ్రీధర్ కృషిని అభినందించారు. ఇంత చిన్న వయసులోనే చూపిన లక్ష్యసాధన అంచలంచెలు పట్టుదల ఎంతో క్రమశిక్షణతోని సాధించిన మార్కులని అన్నారు. అదేవిధంగా ప్రతి విద్యార్థి అమెను ఆదర్శంగా తీసుకోవాలి అన్నారు. అమె భవిష్యత్తులో ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ మహబూబాబాద్ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రేవా గౌరవ అధ్యక్షులు సోమా గోవర్ధన్, బాధ్యులు నిరంజన్ రెడ్డి, చంద్రమౌళి పాల్గొన్నారు.

# దేశ భవితకు దిక్సూచి రాహుల్ గాంధీ



**చర్ల, నేటిధాత్రి:** చర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్ నాయుడు ఆధ్వర్యంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారుఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్లపు దుర్గాప్రసాద్ హాజరై రాహుల్ గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారుఈ సందర్భంగా మాట్లాడిన ఆయన రాహుల్ గాంధీ ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ సామాజిక న్యాయం యువత సాధికారత మరియు దేశాభివృద్ధి కోసం నిరంతరం చేస్తున్న కృషి దేశ ప్రజలకు ఆదర్శప్రాయమని కొనియాడారు దేశ ప్రజల హక్కుల కోసం ఆయన చేస్తున్న పోరాటం మరింత విజయవంతం కావాలని ఆకాంక్షించారు అనంతరం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు అనంతరం మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మరియు ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# రాహుల్ గాంధీ ఘనంగా జన్మదిన వేడుకలు.



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండల కేంద్రంలో మశీదేపల్లి చౌరస్తాలో జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జలగం ప్రవీణ్. నాయకులు మాట్లాడుతూ. మన భారత దేశానికి.రాబోయే తరానికి కాబోయే ప్రధానమంత్రి. రాహుల్ గాంధీ అని. వారి కుటుంబం భారతదేశానికి. రాహుల్ గాంధీ . కీ.శే.నానమ్మ ఇందిరాగాంధీ. ఆయన తండ్రి అయిన కీ.శే. రాజీవ్ గాంధీ. ఆయన తల్లి శ్రీమతి సోనియా గాంధీ. ఆయన సోదరి. ప్రియాంక గాంధీ. దేశానికి ఎనలేని సేవలు చేశారని. దేశం ఆర్థిక సంక్షోభంలో. కొట్టుమిట్టాడుతుంటే. సంక్షోభం నుండి భారతదేశాన్ని గట్టెక్కించి గత కాంగ్రెస్ పార్టీది అని.అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చి భారతదేశ ప్రజలకు అందించారని. అలా. మన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో. మనం ఎంతో ఉద్యమంతో పోరాడి సాధించుకున్న తెలంగాణను. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండి మన తెలంగాణ రావడానికి. కాంగ్రెస్ పార్టీ గాంధీ కుటుంబం మనకు సాకారం చేశారని. ఇలా రాష్ట్రానికే కాక దేశానికి వారు చేసిన అనేక. విషయాలు గుర్తు చేసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తూ. రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జలగం ప్రవీణ్. వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు. నేరెళ్ల నర్సింగం గౌడ్. మండెపల్లి సర్పంచ్ గాధగోని సాగర్. లింగాల భూపతి. మచ్చ శ్రీనివాస్. సుద్దాల కర్ణాకర్. శ్రీకాంత్ గౌడ్. మునిగల రాజు. సామల గణేష్. ఇటికల మహేందర్. బైరి వేణి రాము. రాజేశ్వరరావు. పొన్నాల పరుశరాములు. భరత్ గౌడ్. కొత్త రవి. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఆర్టీసీ ఆమరణ నిరాహార దీక్ష పోస్టర్ల ఆవిష్కరణ



**నర్సంపేట, నేటిధాత్రి:** ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేసి, ప్రభుత్వ ఉద్యోగులుగా మార్చే అపాయింటెడ్ డేట్ ను తక్షణమే ప్రకటించాలని, లేని పక్షంలో ఈనెల జూన్ 24న హైదరాబాద్ లోని బస్సు భవన్ వద్ద తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ (టీజేఎంయూ) వ్యవస్థాపక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావలి హనుమంతు ముదిరాజ్ చేపట్టబోయే నిరాహార దీక్షకు సంబంధించిన వాల్ పోస్టర్లను యూనియన్లకు అతీతంగా నర్సంపేట డిపో కార్మికులు శుక్రవారం ఆవిష్కరించారు.పోస్టర్లను చేతబూని "ఎన్నికలు వద్దు, ఆర్టీసీ విలీనమే ముద్దు, ఆర్టీసీని వెంటనే... విలీనం చేయాలి " అనే శ్లోకాలను ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 30 నెలలు కావస్తున్న శుభ సందర్భంగా ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే అపాయింటెడ్ డేట్ వెంటనే ప్రకటించి ఆర్టీసీ కార్మిక లోకానికి కానుకగా ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. 94 సంవత్సరాల ఆర్టీసీ చరిత్రలో... మొట్ట మొదటిసారిగా ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే అపాయింటెడ్ డేట్ కోసం హనుమంతు ముదిరాజ్ చేపట్టబోయే ఆమరణ నిరాహార దీక్షకు వేలాదిగా తరలిరావాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో గొలనకొండ వేణు, నాగిశెట్టి ప్రవీణ్, ఎండీ. అప్సర్ అలీ, బూర ప్రవీణ్, మంద రాజు, సురేష్, రాజు, కిరణ్, శంకర్, ఓం ప్రకాష్, రాజు, కొమురయ్య, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ బస్తీల్లో విద్యా చైతన్య సదస్సులు



**నర్సంపేట, నేటిధాత్రి:** మాదిగ, ఉపకులాల పల్లెల్లో విద్యాభ్యాసం, అక్షరాస్యతపై విస్తృతంగా చైతన్య సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్--ఎంఎస్పీ జాతీయ నాయకుడు, వరంగల్ జిల్లా ఇన్‌చార్జి వంగూరి ఆనందరావు మాదిగ తెలిపారు. నర్సంపేట మండలంలోని నకినపల్లి, మహేశ్వరం గ్రామాల్లో నిర్వహించిన విద్యా చైతన్య సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.సమాజంలో సామాజిక, ఆర్థిక అభివృద్ధికి విద్యే ప్రధాన సాధనమని, ఎస్సీ వర్గీకరణ ద్వారా లభించిన అవకాశాలను మాదిగ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు పిల్లల చదువులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మధ్యలో చదువు మానేసిన వారిని తిరిగి బడిబాట పట్టించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాదిగ విద్యార్థి సమైక్య జిల్లా అధ్యక్షుడు చింతం సిద్ధు మాదిగతోచింతం సిద్ధు మాదిగ, సుద్దాల రాజు మాదిగ, మంద బిక్షపతి, మంద అశోక్, నల్లబెల్లి నివాస్, బారపాక సునీల్, బారపాక సురేష్, బారపాక మహేష్, నల్లబెల్లి బసవయ్య, జన్ను రాజేష్, మంద విజయ్, బారపాక సలేష్, నామిండ్ల రాజు, నామిండ్ల సాంబయ్య, మంద రాజేష్, బారపాక దామోదర్, నామిండ్ల అజయ్, బారపాక సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బాలికల భద్రతే లక్ష్యంగా షీ టీమ్స్ అవగాహన కార్యక్రమం

**విద్యతో పాటు భద్రతపై అవగాహన అవసరం షీ టీమ్ ఎస్ఐ సునంద...**






**మహబూబాబాద్, నేటిధాత్రి:** మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. పి. శబరిష్ ఐపీఎస్ ఆదేశానుసారంగా శుక్రవారం మహబూబాబాద్ పట్టణంలోని జడ్.పి.హెచ్.ఎస్ బాలికల హైస్కూల్ నందు 9వ మరియు 10వ తరగతి విద్యార్థినుల కోసం షీ టీమ్స్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఎస్ఐ సునంద వారి సిబ్బందితో విద్యార్థినులకు మహిళల మరియు బాలికల భద్రత, షీ టీమ్స్ సేవలు, సైబర్ నేరాల నివారణ, సోషల్ మీడియా వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఈవ్ టీజింగ్, స్ట్రీట్ హరాస్మెంట్, వేధింపులు మరియు బాల్య వివాహాల నివారణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు.అలాగే విద్యార్థినులు ఎలాంటి వేధింపులు ఎదుర్కొన్నా భయపడకుండా షీ టీమ్స్,పోలీస్ శాఖ లేదా తల్లిదండ్రులకు సమాచారం అందించాలని సూచించారు.మహబూబాబాద్ షీ టీం నెంబర్ 8712656935 ,అత్యవసర పరిస్థితుల్లో 100, 112 మరియు సైబర్ మోసాల ఫిర్యాదుల కోసం 1930 హెల్ప్‌లైన్ నంబర్లను వినియోగించుకోవాలని తెలిపారు.విద్యార్థినులు తమ లక్ష్యాలను సాధించే దిశగా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, విద్యతో పాటు వ్యక్తిగత భద్రతపై కూడా అవగాహన కలిగి ఉండాలని సూచించారు. షీ టీమ్స్ ద్వారా మహిళలు మరియు బాలికల భద్రత కోసం చేపడుతున్న చర్యలను వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు 200 మంది విద్యార్థినులు,షీ టీం సిబ్బంది రమేష్ ,పార్వతి, హైమావతి, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

# 3వార్డులో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**





**భూపాలపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం టేకు రాజేశ్వరి రాజబాబు నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరైనారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ, రాష్ట్ర అభివృద్ధిలో కాంగ్రెస్ పార్టీ పోషించిన పాత్రను,
ప్రజలకు అందించిన సేవలను వివరించారు.
ప్రజల సంక్షేమం, సామాజిక న్యాయం, పేదల అభ్యున్నతే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని తెలిపారు.అలాగే ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి మాట్లాడుతూ,పేద కుటుంబాలకు గౌరవప్రదమైన నివాసం కల్పించే ఉద్దేశంతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు.మహిళల సాధికారతకు ప్రాధాన్యత ఇస్తూ వారి పేర్లపై ఇళ్ల మంజూరు,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం,స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్థికంగా ఎదిగేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు.ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు గుర్తుంచుకుని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.అలాగే 3వ వార్డులోని కమ్యూనిటీ హాల్ మరమ్మతుల కోసం అవసరమైన నిధుల మంజూరుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.నూతన కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ ఎర్రవెల్లి జలపతిరావు,మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్ వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ డీసీసీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ స్థానిక కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# కమలాపూర్ లో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు...



**కమలాపూర్, నేటిధాత్రి:** కమలాపూర్ మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం రాహుల్ గాంధీ 56వ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పుట్టిన రోజు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. రాబోయే ఎన్నికల్లో రాహుల్ గాంధీ భారత ప్రధాని కావడం ఖాయం అంటూ కార్యకర్తలు నినాదాలు చేశారు.కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చే దాకా విశ్రమించేది లేదని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్, యూత్ కాంగ్రెస్ నాయకుడు గాలిబు నవీన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలసాని రమేష్ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్ల రమేష్, డాక్టర్ మౌటం కుమారస్వామి, పోడేటి బిక్షపతి,తడక శ్రీకాంత్, పుల్లశోభన్, పల్లెసమ్మిరెడ్డి, పెరుమాండ్ల పరశురాములు, ధర్మల శ్రీకాంత్,సముద్రాల కృష్ణ, జనగాని శివకృష్ణ ఆకిన పెల్లి బిక్షపతి కిన్నెర కృష్ణమూర్తి మిల్కురి శ్రీనివాస్, జన్ను బిక్షపతి పుల్ల ఐలయ్య భాష బోయిన రమేష్ శనిగరపు రమేష్, వంటకాల రాజిరెడ్డి, మాట్ల కళ్యాణ్, చందా బోయిన సాయి రామకృష్ణ గుంపుల అశోక్, తాటిపాముల రాములు, కొమురెల్లి, చిలువేరు రవి, తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల ఆరోగ్యం పై తల్లిదండ్రులే శ్రద్ధ చూపాలి

**జిల్లా సంక్షేమ అధికారి మల్లేశ్వరి**



**భూపాలపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సుభాష్ కాలనీలో శుక్రవారం ఐసీడీఎస్ సూపర్వైజర్ రజిత ఆధ్వర్యంలో "అమ్మ మాట అంగన్వాడి బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా సంక్షేమ అధికారి మల్లీశ్వరి, స్థానిక కౌన్సిలర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డీడబ్ల్యూఓమల్లీశ్వరి మాట్లాడుతూ ప్రతి తల్లి అమ్మ మాట అంగన్వాడి బడిబాట కార్యక్రమం ద్వారా సూచనలను పాటించి పిల్లల ఆరోగ్యం, పోషకాహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు వసంత,సుజాత స్వరూప రామ తల్లిదండ్రులు పాల్గొన్నారు

# ప్రభుత్వ విద్యాసంస్థల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.....



**మంచిర్యాల, నేటిధాత్రి:** ప్రభుత్వ విద్యా సంస్థలలో చేపట్టిన నిర్మాణ అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని జైపూర్ మండలం గంగిపల్లి గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేపట్టిన అదనపు గదులు,మూత్రశాల నిర్మాణ పనులు,అంగన్వాడీ కేంద్రం,మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి అదనపు గదులు,భోజనశాల నిర్మాణ పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో చేపట్టిన నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యాసంస్థల పరిశీలన:గంగిపల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో చేపట్టిన మూత్రశాల నిర్మాణాన్ని కొందరు కూల్చి వేస్తున్నారని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వారిపై చట్ట ప్రకారం కేసు నమోదు చేయాలని తెలిపారు. అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి పిల్లలకు అందిస్తున్న సౌకర్యాలు,మెనూ పరిశీలించి మూత్రశాలల పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో కొనసాగుతున్న వసతి గృహ అదనపు తరగతి గదులు,భోజనశాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని,వంటశాలలో శుభ్రత నిబంధనలు పాటించాలని,విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలని తెలిపారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీరు,విద్యుత్,విద్యార్థినీ విద్యార్థులకు వేరువేరుగా



మూత్రశాలలు,ప్రహరీ గోడ, అదనపు గదులతో పాటు సకల సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అనంతరం విద్యార్థులకు నోటు పుస్తకాలు, దుప్పట్లు పంపిణీ చేశారు. హాజీపూర్ పర్యటన:హాజీపూర్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయానికి సందర్శించి అదనపు గదులు,భోజనశాల పనులను పరిశీలించారు. వంటశాలలో విద్యార్థులకు ఆహారం తయారీ సమయంలో శుభ్రత నిబంధనలు పాటించాలని, నిత్యావసర సరుకులను క్రమ పద్ధతిలో నిల్వ చేసుకోవాలని సిబ్బందికి సూచించారు. మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి తహసిల్దార్ పుష్పలతతో కలిసి కార్యాలయం రికార్డులు,రిజిస్టర్లు తనిఖీ చేశారు. అధికారులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ప్రజలకు జవాబుదారీగా వ్యవహరించాలని తెలిపారు. భూభారతి రెవెన్యూ సదస్సులలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి రికార్డులతో సరిచూసి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండల వ్యవసాయ అధికారితో మాట్లాడుతూ రైతులకు పంట మార్పిడి, భూసారం పెంపుదల,పంట సాగులో అవలంబించవలసిన మెలకువలపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఇసుక రీచ్ తనిఖీ :ముల్కల్ల లో గల ఇసుక రీచ్ ను సందర్శించి ఇసుక తరలింపు ప్రక్రియను పరిశీలించారు. మన ఇసుక వాహనం యాప్ ద్వారా ఇసుకను బుక్ చేసుకున్న లబ్ధిదారులకు మాత్రమే ఇసుక తరలించాలని,నిబంధనలు ఉల్లంఘించినట్లైతే సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఓ టి పి లేని ట్రాక్టర్ బయటకు వెళ్లకూడదని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ పాత్రల్లో ఆహారం.. విద్యార్థుల ఆరోగ్యానికి చేటు!

పాఠశాలలను'ప్లాస్టిక్ రహిత'గా మార్చాలని తల్లిదండ్రుల విజ్ఞప్తి




**మంచిర్యాల, నేటిధాత్రి:** పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు ప్రతిరోజూ వినియోగించే ప్లాస్టిక్ టిఫిన్ బాక్సులు,వాటర్ బాటిళ్లు వారి ఆరోగ్యంపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని పలువురు విద్యావేత్తలు,తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఎండాకాలంలో లేదా అధిక ఉష్ణోగ్రతల సమయంలో ప్లాస్టిక్ పాత్రల్లో నిల్వ చేసే ఆహారం,నీటిలో హానికర రసాయనాలు కలిసే ప్రమాదం ఉందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ?విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం,విద్యాశాఖ పాఠశాలల్లో ప్లాస్టిక్ వస్తువుల స్థానంలో స్టీల్ టిఫిన్ బాక్సులు,స్టీల్ వాటర్ బాటిళ్ల వినియోగాన్ని తప్పనిసరి చేయాలని ప్రజలు కోరుతున్నారు. స్టీల్ పాత్రలు ఆహార నాణ్యతను కాపాడటంతో పాటు, దీర్ఘకాలం మన్నికగా ఉంటూ పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడతాయని పేర్కొంటున్నారు. ప్రభుత్వం విద్యార్థుల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించి,స్టీల్ పాత్రల వినియోగాన్ని ప్రోత్సహించాలని తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# మొట్లపల్లి ప్రీ ప్రైమరీ పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం

**మొగుళ్ళపల్లి, నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా: మొగుళ్లపల్లి మండలంలోని మొట్లపల్లి పూర్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా సామూహిక అక్షరాభ్యాసం వైభవంగా జరిగింది. నూతనంగా అడ్మిషన్ పొందిన 25 మంది చిన్నారులకు సంప్రదాయబద్ధంగా అక్షరాభ్యాసం చేయించారు. పసిపిల్లల చేత పలకపై బియ్యం పోసి 'ఓం నమః శివాయ సిద్ధం





నమః' అని దిద్దిస్తూ అక్షరాలకు శ్రీకారం చుట్టారు. విద్యకు తొలి అడుగు పడే ఈ శుభ ఘట్టంలో చిన్నారుల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది. గురువులు, పెద్దలు చిన్నారులకు అక్షరం విలువ, చదువు ప్రాముఖ్యతను తెలియజేశారు. ప్రతి బిడ్డ జీవితంలో విద్యా జ్యోతి వెలిగించడమే అక్షరాభ్యాసం ముఖ్య ఉద్దేశమని వక్తలు పేర్కొన్నారు. మండల విద్యార్థి గారి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడిబాట కార్యక్రమం ద్వారా బడికి దూరమైన ప్రతి చిన్నారులను పాఠశాలల్లో చేరిపించాలని లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి లింగాల కుమారస్వామి, గ్రామ ఉపసర్పంచ్ ఆళ్ల ముత్యం రెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చెన్న సరిత, ఉపాధ్యాయ బృందం హాజరయ్యారు. విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడిబాట కార్యక్రమం ద్వారా బడికి దూరమైన ప్రతి చిన్నారిని పాఠశాలలో చేర్పించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**నర్సంపేట, నేటిధాత్రి:** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పంబి వంశీకృష్ణ నాయకత్వంలో పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ చైర్మన్ ఓర్సు తిరుపతి, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు మాదాసి రవి, ఎండి అయూబ్ ఖాన్,ఎలకంటి విజయ్ కుమార్, బాణాల ప్రసన్న శ్రీనివాస్, పొన్నాల మనీషా ప్రకాష్,పొన్నాల నరసింహ,మాజీ ఎంపీపీ చింతల సాంబరెడ్డి, అసెంబ్లీ యూత్ ప్రెసిడెంట్ తుమ్మలపెల్లి సందీప్, బైరి మురళి తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే





**నడికూడ, నేటిధాత్రి:** మండలంలోని పలు గ్రామాలలో ఎం జివన్ ఆర్ ఈ జి ఎస్ నిధులతో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి. అనంతరం మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నాయకులు,కాంట్రాక్టర్లను చూసి అభివృద్ధి పనులు చేపట్టారని కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన గ్రామాలు నేడు మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. గ్రామాలలోని ప్రతి వార్డులోను ప్రజల కనీస అవసరాలు తీర్చడానికి ప్రభుత్వం ప్రత్యేక నిధులను కేటాయించిందని తెలిపారు. బిఆర్ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ప్రజా ధనాన్ని దోచుకొని పాపలు పోవడానికి కుట్టు మిషన్లను పంపిణీ చేస్తున్నారని అన్నారు. మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి కాంట్రాక్టర్ ముసుగులో దోచుకుంటన్నాడని తెలిపారు. పార్టీలకు అతీతంగా సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి,ఇందిరమ్మ ఇండ్లను పంపిణీ చేస్తున్నమన్నారు. ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో సన్న బియ్యం పంపిణీ,200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూ గ్యాస్ సిలిండర్,2 లక్షల లోపు రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు,సన్న వడ్లకు 500 రూ బోనస్, గురుకుల పాఠశాల విద్యార్థులకు డైట్ చార్జీల పెంపు, ఇందిరమ్మ చీరల పంపిణీ, వడ్డీ లేని రుణాలు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,తదితర సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగా పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు కుడ్ల మలహల్ రావు,ఉప సర్పంచ్ తరిగొప్పుల సంపత్,బాషిక ఎల్ల స్వామి,కొంగంటి తిరుపతి, బోగి శ్రీలత,పెండ్లి లక్ష్మీ రాజు,రాజా జగత్ ప్రకాష్,కోడెపాక ముత్యాలు ఐలయ్య,నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పర్నెం మల్లారెడ్డి,డిసిసి ప్రధాన కార్యదర్శి బుర్ర దేవేందర్ గౌడ్,ఈర్ల చిన్ని, ఎంపీడీవో రామకృష్ణ, తహశీల్దార్ రాణి,మండల వ్యవసాయ అధికారి పోరిక జై సింగ్,అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాట యోధుడు రాహుల్

కాంగ్రెస్ మండల అధ్యక్షులు రవీందర్ రావు....



**రాయికల్, నేటిధాత్రి:** ప్రజాస్వామ్య విలువలు,రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడుతున్న నాయకుడు రాహుల్ గాంధీ అని కాంగ్రెస్ మండల అధ్యక్షులు రవీందర్ రావు అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ అగ్రనేత,లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని రాయికల్ పట్టణంలో గాంధీ చౌక్ వద్ద కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారతదేశానికి మార్గదర్శనం చేయగలిన యువ తేజం రాహుల్ గాంధీ అని ఆయన దెబ్బకు బిజెపి పార్టీ ఇతర పార్టీలతో జట్టు కట్ట వలసి దుస్థితి వచ్చిందని అన్నారు. దేశ స్వతంత్ర అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వాలు రక్షణ రంగంలో భారత్ ను ఒక అజేయశక్తిగా నిలిపాయన్నారు. యువతకు ఉద్యోగాలు కల్పించల్సిన కేంద్ర ప్రభుత్వం యువతను నిరాశకు గురిచేస్తోందని ఆరోపించారు. నిరుద్యోగ సమస్యను గుర్తిచడంలో కేంద్రం ప్రభుత్వం విఫలమైందన్నారు. దేశంలో సుస్థిరమైన ప్రజా పాలన అందించగల ఏకైక వ్యక్తి రాహుల్ గాంధీ అని మత చాందస వాదులు మతాల పేరు చెప్పి గెలిచే ప్రయత్నం చేసిన బడుగు బలహీనవర్గాల సంక్షేమం పట్ల ఆలోచన గలిగిన రాహుల్ గాంధీ దేశంలోనే అత్యున్నతమైన నాయకుడిగా పేరుపొందిరని అన్నారు. దేశ ప్రజల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తూ యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. దేశ భవిష్యత్తు మరింత బలంగా,అభివృద్ధి దిశగా సాగాలంటే రాహుల్ గాంధీ వంటి నాయకత్వం అవసరమని అన్నారు. దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించే దూరదృష్టి, ప్రజల పట్ల అంకితభావం కలిగిన నాయకుడు రాహుల్ గాంధీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి,సింగిల్ విండో చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు,కోల శ్రీనివాస్,సర్పంచ్ భారతపు రాజేష్, నాయకులు బాపురపు నర్సయ్య,తలారి రాజేష్,పడిగెల రవీందర్,మున్ను,సామల్ల వేణు,అల్లె పురుషోత్తం,సింగని రమేష్,ఇర్ఫాన్,బొద్దుల శివ,కాశ వేణి రాజేష్,ఆరె శ్రీనివాన్,మన్నెగుండ్ల నర్సయ్య, బోదాసు జలపతి,ప్రసాద్, భూమేష్,ఇద్దయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు నిర్ధారణ



పరీక్షలతోనే క్షయ నివారణ సాధ్యం...జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్...

**రాయికల్, నేటిధాత్రి:** ముందస్తు నిర్ధారణ పరీక్షలతోనే క్షయ నివారణ సాధ్యం అనిజిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్. శ్రీనివాస్ అన్నారు. రాయికల్ బస్తి దావకాన సమీపంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం రోజున డిజిటల్ మొబైల్ ఎక్స్ రే మిషన్ తో క్షయ నిర్ధారణ శిబిరాన్ని నిర్వహించారు...ఈ సందర్భంగా నూతన ఎక్స్రే మిషన్ సాయంతో గ్రామీణ ప్రాంతాల్లో సైతం ఎక్స్రే తీసి వెంటనే క్షయ నిర్ధారణ చేపడుతున్నామన్నారు.. దగ్గు, జ్వరం, బరువు తగ్గడం, ఆకలి లేకపోవడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే తేమడ పరీక్షలు చేయించుకోవాలని అన్నారు...సుమారు 100 మందికి పరీక్షలు చేశారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రవీందర్ , కౌన్సిలర్ పుర్రె శ్రీధర్ ,వైద్యాధికారి సతీష్ కుమార్ , బస్తి దావకాన వైద్యాధికారి డాక్టర్ సమీర్ , హెచ్ఈఓ సత్యనారాయణ, ఆరోగ్య పర్యవేక్షకులు మంకిడి శ్రీనివాస్, ఇల్లెందుల శ్రీనివాస్ ,ల్యాబ్ టెక్నీషియన్ సంతోష్, ఏఎన్ఎంలు సరిత, ఫాతిమా రేడియోగ్రాఫెర్స్ వికాస్ ఆశ కార్యకర్తలు తదితరులున్నారు..

# దుబ్బపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా అక్షరాభ్యాస కార్యక్రమం



**జైపూర్, నేటిధాత్రి:** జైపూర్ మండలంలోని దుబ్బపల్లి గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయురాలు సరిత,ఉపాధ్యాయురాలు శ్యామల,అంగన్‌వాడీ టీచర్ జాడి శ్యామల సంయుక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు సరిత మాట్లాడుతూ..గ్రామ ప్రజలు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు ఆటపాటలు,క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్యను అందిస్తున్నామని తెలిపారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రాలు,ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం,అల్పాహారం, యూనిఫాంలు,పాఠ్యపుస్తకాలు ఉచితంగా అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న చిన్నారులకు వారి తల్లిదండ్రుల సమక్షంలో అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సోదరి అపర్ణ శ్రీనివాస్ కుమార్తె మహిర నందన్ తన తోటి చిన్నారులకు అక్షరాభ్యాసం కోసం కొత్త పలకలు,బలపాలు అందజేయడం అభినందనీయమని అంగన్‌వాడీ టీచర్ జాడి శ్యామల తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు,అంగన్‌వాడీ సిబ్బంది,ఆయాలు పాల్గొన్నారు.

# మన ఊరు మన బడి బలోపేతానికి సర్పంచ్ కృషి



**రాయికల్, నేటిధాత్రి:** కుర్మపల్లి పాఠశాలలో బడి బాటకు విశేష స్పందన -- 15 మంది విద్యార్థుల నూతన ప్రవేశాలు రాయికల్: ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, విద్యార్థుల నమోదు పెంపు లక్ష్యంగా నిర్వహిస్తున్న బడి బాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని కుర్మపల్లి ఎంపీపీఎస్ పాఠశాలలో శుక్రవారం ప్రత్యేక ప్రవేశాల కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మ్యాకల మల్లేశం, ఉపసర్పంచ్ పుల్ల లత--మల్లేష్ తమ కుటుంబాలకు చెందిన ఇద్దరు పిల్లల చొప్పున ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశాలు చేయించి ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, గ్రామ ప్రజాప్రతినిధులతో కలిసి ఇంటింటికి వెళ్లి ఐదేళ్లు నిండిన చిన్నారులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులను ప్రోత్సహించారు. గ్రామంలోని ప్రతి బడిఈడు చిన్నారి విద్యను అభ్యసించేలా కృషి చేయాలని సర్పంచ్ మల్లేశం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ఫలితంగా పాఠశాలలో నూతనంగా 15 మంది విద్యార్థులు ప్రవేశాలు తీసుకున్నట్లు ప్రధానోపాధ్యాయులు ఎలిగేటి రాజకిశోర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు పలు సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ దయ్యాల కొమురవ్వ, ఉపాధ్యాయురాలు వొద్నల ప్రియాంక, దయ్యాల మంజుల, పుల్ల మానస, పుల్ల తిరుమల, పుల్ల గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు పైకి మురుగు నీరు





**పరకాల, నేటిధాత్రి:** పరకాల పట్టణంలోని బస్ డిపో సమీపంలోని మొగుళ్లపల్లి క్రాస్ వద్ద మురుగు నీటి సమస్య రోజురోజుకు తీవ్రంగా మారుతోంది. రహదారి పక్కన ఉన్న దుకాణం కిందుగా వెళ్లే మురుగు కాలువ నుంచి సాయంత్రం వేళల్లో మురికి నీరు రోడ్డుపైకి చేరుతుండటంతో స్థానికులు, ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ప్రధాన కూడలి కావడంతో ఈ ప్రాంతంలో రోజంతా వాహనాల రాకపోకలు కొనసాగుతుంటాయి. అయితే రోడ్డుపైకి వస్తున్న మురుగు నీటి కారణంగా దుర్వాసన వెదజల్లుతుండటంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమీపంలోని వ్యాపార సంస్థలకు వచ్చే వినియోగదారులు కూడా అసౌకర్యానికి గురవుతున్నట్లు తెలుస్తోంది. మురుగు నీరు రహదారిపై ప్రవహించడం వల్ల పరిశుభ్రత లోపించడంతో పాటు పరిసర ప్రాంతాల వాతావరణం అసహ్యకరంగా మారుతోంది. ముఖ్యంగా సాయంత్రం సమయాల్లో ఈ సమస్య మరింత తీవ్రంగా కనిపిస్తోందని స్థానికులు పేర్కొంటున్నారు. రాకపోకలతో ఎప్పుడూ రద్దీగా ఉండే ఈ కూడలిలో మురుగు నీటి సమస్య కొనసాగుతుండటంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించి, మురుగు నీరు రహదారిపైకి రాకుండా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడుతున్నారు.

# రిపోర్టర్ ఎర్రం సతీష్ ను పరామర్శించిన సిరికొండ మధుసూదనాచారి



**భూపాలపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన నవతెలంగాణ జిల్లా సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ ఎర్రం సతీష్ కుమార్ తండ్రి ఎర్రం సమ్మయ్య ఇటీవల మరణించగా విషయం తెలుసుకున్న మాజీ స్పీకర్ శాసన మండలి ప్రతిపక్షనేత సిరికొండ మధుసూదనాచారి వారి స్వగృహానికి వెళ్లి సమ్మయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎర్రం సతీష్ కుమార్ తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి, సమ్మయ్య మరణం పట్ల తన ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు

# ఉద్యాన నర్సరీలను బలోపేతం చేసి రైతులకు మరింత చేరువ చేస్తాం

**ఐటిడిఏ పీఓ మంద మకరందు...**



**మంచిర్యాల, నేటిధాత్రి:** మంచిర్యాల జిల్లా భీమారం ఉద్యాన నర్సరీని శుక్రవారం ఐటిడిఏ ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి మంద మకరందు ఐఏఎస్ సందర్శించారు.నర్సరీలో పెంచుతున్న వివిధ రకాల మొక్కలను పరిశీలించి, రైతులకు ఉపయోగపడే విధంగా నర్సరీలను బలోపేతం చేయాలని అధికారులకు సూచించారు.రైతులకు పంటలపై అవగాహన,శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు ప్రభుత్వ పథకాలు అందేలా వ్యవసాయ,ఉద్యాన, గ్రామీణాభివృద్ధి శాఖలతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు.కార్యక్రమంలో ఉద్యాన అధికారి నర్సయ్య,జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి రమాదేవి,ఉద్యాన అధికారి సందీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్....**




**మంచిర్యాల, నేటిధాత్రి:** విద్యావ్యవస్థ బలోపేతం దిశగా ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు,అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్ తో కలిసి విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యాసంస్థల అభివృద్ధి దిశగా అనేక చర్యలు చేపడుతుందని తెలిపారు.అన్ని ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీరు,విద్యుత్, మూత్రశాలలు,ప్రహరీ గోడ, అదనపు గదులు ఇతర సౌకర్యాలు కల్పించడంతో పాటు మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ క్రమంలో విద్యా సంవత్సరం ప్రారంభమైనందున జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు,పాఠ్యపుస్తకాలు,ఏకరూప దుస్తులను అందించడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలోని కస్తూరిబా గాంధీ విద్యాలయాలలో అదనపు తరగతి గదులు, భోజనశాలల నిర్మాణ పనులను చేపట్టి విద్యార్థులకు సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, విద్యాలయాలలో అధిక మొత్తంలో అడ్మిషన్లు కల్పించి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు.200 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించడం జరుగుతుందని,విద్యాశాఖ అధికారుల సమన్వయంతో



చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, ప్రభుత్వ పాఠశాలలలో కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించి విద్యార్థులు పాఠశాలకు వచ్చే విధంగా కృషి చేయాలని తెలిపారు.నాణ్యమైన విద్య అందించడంలో మంచిర్యాల జిల్లా 3వ స్థానంలో ఉందని,అన్ని ప్రభుత్వ పాఠశాలలలో ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, ఉన్నత విద్య అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ప్రభుత్వం విద్యారంగంతో పాటు వైద్య రంగ అభివృద్ధి దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు.జిల్లాలో సామాజిక ఆరోగ్య కేంద్రాలు,ప్రాథమిక,ఉప ఆరోగ్య కేంద్రాలు,ప్రభుత్వ ఆసుపత్రులు,మాతా శిశు ఆసుపత్రి ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,సంబంధిత అధికారులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# వేమనపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఐటిడిఏ పీఓ మంద మకరందు



**మంచిర్యాల, నేటిధాత్రి:** చెన్నూరు మండలంలోని వేమనపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాలను ఐటిడిఏ ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి మంద మకరందు శుక్రవారం ఆకస్మికంగా సందర్శించి విద్యార్థులకు అందుతున్న విద్య, వసతి,భోజన సదుపాయాలను పరిశీలించారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పోషకాహారం అందించాలని సిబ్బందికి సూచించారు.వసతి గృహాలు, భోజనశాల,పాఠశాల పరిసరాలను పరిశీలించిన ఆయన పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, అవసరమైన మరమ్మతులు వెంటనే చేపట్టాలని ఆదేశించారు.విద్యార్థుల ఆరోగ్యం,విద్యా ప్రమాణాల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని,ముఖ్యంగా విద్యార్థినుల్లో రక్తహీనత నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు.విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్న ప్రాజెక్టు అధికారి,వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డీటీడీఓ శ్రీదేవి,ఏటీడీవో సురేష్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,సిబ్బంది పాల్గొన్నారు.

# నాషా ముక్త భారత్ పోస్టర్ ను ఆవిష్కరణ చేసిన ఎస్పీ సునీతారెడ్డి




**వనపర్తి, నేటిధాత్రి:** ప్రభుత్వం, దివ్యాంగులు, వృద్ధులు ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సాధికారత శాఖ డైరెక్టర్ఆదేశాల మేరకు శుక్రవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో ఈనెల 26 వరకు నషా ముక్త్ సప్తః వారోత్సవాల సందర్భంగా వారం రోజులు అవగాహన కార్యక్రమాలలో భాగంగా అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ నషా ముక్త్ భారత్ అభియాన్ పోస్టర్ ను జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.మాదకద్రవ్యాలు వ్యక్తిగత జీవితాలను.నష్టం చేస్తాయని అన్నారు. యువకులు డ్రగ్స్ బారిన పడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రజాప్రతినిధులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారునషా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమం ద్వారా మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం, యువతను సరైన మార్గంలో నడిపించడం మరియు డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి అందరూ భాగస్వాములు కావడం అవసరమని ఎస్పీ పేర్కొన్నారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచు తామని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో డీసీఆర్‌బీ డీఎస్పీ,బాలాజీ, జిల్లా సంక్షేమ శాఖ అధికారి శ్రీమతి కె. సుధారాణి గారు,జిల్లా బాలల పరిరక్షణ అదికాకరి, రాంబాబు, జిల్లా సంక్షేమ సూపరిండెంట్ అరుంధతి, చైల్డ్ ప్రొటెక్షన్ డీసీపీయూ అధికారులు పాల్గొన్నారు

# తిమ్మంపేటలో వైభవంగా మైసమ్మ తల్లి పునః ప్రతిష్ఠాపన



**నర్సంపేట, నేటిధాత్రి:** దుగ్గొండి మండలంలోని తిమ్మంపేట గ్రామంలో గుండం చెరువు కట్టపై మైసమ్మ తల్లి పునః ప్రతిష్ఠాపన కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముదిరాజ్ మహాసభ ఎన్ఆర్ఐ విభాగం రాష్ట్ర అధ్యక్షులు శానబోయిన రాజుకుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.గ్రామానికి చెందిన సోనబోయిన రాజు--కవిత దంపతుల పూర్తి సహకారంతో ఆలయ నిర్మాణం చేపట్టి, మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపనను వైభవంగా నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల నడుమ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యురాలు మ్యాక సుమలత--రాజు, మాజీ సర్పంచ్ మోడెం విద్యాసాగర్, మాజీ ఉప సర్పంచ్ గిన్నె భాస్కర్, మాజీ ప్రజాప్రతినిధి తోటకూరి సదయ్య, తోటకూరి రాజు, దండు రాజు, మ్యాక అనిల్, గాలీబ్ సంపత్, సోడ రంజిత్, తెప్పే చిన్ని తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెకుంటలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**గీసుకొండ, నేటిధాత్రి:** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 15వ డివిజన్ గొర్రెకుంటలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి కేక్ కట్ చేశారు. అనంతరం కార్యకర్తలు, ప్రజలకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. పేదలకు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని కూడా చేపట్టారు.ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ల్యాదళ్ల సంపత్, కంటెస్టెడ్ కార్పొరేటర్ ఎలగొండ ప్రవీణ్ మాట్లాడుతూ దేశ ప్రజల హక్కులు, రాజ్యాంగ పరిరక్షణ కోసం రాహుల్ గాంధీ నిరంతరం పోరాడుతున్నారని పేర్కొన్నారు. భారత్ జోడో యాత్ర ద్వారా ప్రజల సమస్యలను తెలుసుకుని, నిరుపేదల పక్షాన నిలిచిన నాయకుడిగా ఆయన గుర్తింపు పొందారని అన్నారు. యువత రాజకీయాల్లోకి వచ్చి దేశ సేవలో భాగస్వాములు కావాలని రాహుల్ గాంధీ పిలుపునిస్తున్నారని తెలిపారు. ఆయన ఆశయాల సాధనకు అందరూ కృషి చేయాలని కోరారు.కార్యక్రమంలో సీనియర్ నాయకులు కందుల అశోక్, ల్యాదళ్ల ఆనందం (చిన్న), జెల్ల రాజు, కట్కూరి రవి, కట్కూరి సారయ్య, జన్ను రేణుక, మ్యాదరబోయిన చక్రపాణి, గణిపాక శ్రీనివాస్, ల్యాదళ్ల సురేందర్, బుర్ర కవిత, ల్యాదళ్ల సత్యం, బొడ్డు అనిల్, కోకిల పద్మ (దెబోరా), నమిండ్ల క్లిమెంట్, ఎర్ర అనిల్, గుండేటి కార్తీక్, జన్ను నరసయ్య, గుడిపాక కుమారస్వామి, ఇంద మనోజ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ సిరిమిళ్ల శరత్ చంద్రతో పాటు పలువురు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రజలు, యువత, మహిళలకు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

# వృద్ధులతో కేక్ కట్ చేసి పండ్ల పంపిణీ

**దేశ ప్రజల ఆకాంక్షలకు ప్రతీక రాహుల్ గాంధీ : డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ**




**హనుమకొండ, నేటిధాత్రి:** భారత జాతీయ కాంగ్రెస్ అగ్రనేత శ్రీ రాహుల్ గాంధీ గారి 56వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని హనుమకొండ ప్రశాంత్ నగర్‌లోని సహృదయ అనాథ వృద్ధాశ్రమంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ శ్రీ ఆరూరి సాంబయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ, రాహుల్ గాంధీ దేశ ప్రజల ఆశయాలకు ప్రతీకగా నిలుస్తున్న నాయకుడని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం, పేదలు, దళితులు, ఆదివాసీలు మరియు వెనుకబడిన వర్గాల సంక్షేమం కోసం ఆయన చేస్తున్న కృషి ప్రశంసనీయమని అన్నారు.దేశ రాజ్యాంగ పరిరక్షణ, ప్రజాస్వామ్య బలోపేతం కోసం రాహుల్ గాంధీ నిరంతరం పోరాడుతున్నారని, యువతకు స్ఫూర్తిదాయక నాయకుడిగా ఎదిగారని కొనియాడారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు నిర్వహించిన భారత్ జోడో యాత్ర ద్వారా ప్రజల సమస్యలను తెలుసుకొని వారి ఆదరణను పొందారని తెలిపారు.ఈ సందర్భంగా వృద్ధాశ్రమంలోని వృద్ధులతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డాక్టర్స్ సెల్ చైర్మన్ డాక్టర్ శ్రవణ్ కుమార్, జిల్లా నాయకులు తాళ్లపల్లి సుధాకర్, తాళ్లపల్లి జేకే రవీందర్, పుల్యాల గాంధీ, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏడీఎంసీ నియామకంలో కుట్ర: బీజేపీ క్యాన్సిలర్ రోజరాణి



**నర్సంపేట, నేటిధాత్రి:** నర్సంపేట మున్సిపాలిటీలో ఏడీఎంసీ నియామక ప్రక్రియలో భారీ కుట్ర జరుగుతోందని బీజేపీ ఫ్లోర్ లీడర్, 28వ వార్డు కౌన్సిలర్ జూలూరి రోజారాణి ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నియామకం చేపట్టాలని గురువారం మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేసిన నేపథ్యంలో, మరుసటి రోజే స్థానిక ఎమ్మెల్యే ఆదేశాల మేరకు అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం అనుమానాలకు తావిస్తోందన్నారు.శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వ నియమించిన ఏడీఎంసీని పక్కనపెట్టి అర్హతలు లేని వ్యక్తిని నియమించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఎమ్మెల్యే పేరు చెప్పి ప్రజాప్రతినిధులపై ఒత్తిడి తెస్తూ, సమావేశానికి హాజరు కాకపోతే చర్యలు తీసుకుంటామని బెదిరించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు.శనివారం నిర్వహించనున్న సమావేశంలో ప్రజాప్రతినిధులపై ఒత్తిడి తెచ్చి ఏకపక్ష నిర్ణయాలు తీసుకుని అర్హత లేని వ్యక్తిని ఏడీఎంసీగా ప్రకటిస్తే తీవ్రంగా వ్యతిరేకిస్తామని హెచ్చరించారు. ప్రజల అభిప్రాయాలకు విరుద్ధంగా, చట్టబద్ధ అర్హతలు లేని వారిని నియమిస్తే భారతీయ జనతా పార్టీ, మహిళా మోర్చా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని తెలిపారు.మున్సిపల్ కమిషనర్ వెంటనే అత్యవసర సమావేశాన్ని రద్దు చేసి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం జిల్లా కలెక్టర్ ఆమోదం పొందిన అర్హత కలిగిన అధికారినే ఏడీఎంసీగా నియమించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో చట్టపరమైన పోరాటంతో పాటు ప్రజా ఉద్యమాలు చేపట్టేందుకు వెనుకాడబోమని హెచ్చరించారు.

# రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ



**పరకాల, నేటిధాత్రి:** కాంగ్రెస్ అగ్రనేత,లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతూ యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్న రాహుల్ గాంధీకి ఆయురారోగ్యాలు,సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. దేశ యువతకు మార్గదర్శకుడిగా నిలుస్తూ సామాజిక న్యాయం కోసం కృషి చేస్తున్న ఆయనకు మరింత శక్తి,విజయాలు చేకూరాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్,పట్టణ,మండల కాంగ్రెస్ అధ్యక్షులు,మున్సిపల్ కౌన్సిలర్లు,సర్పంచులు,జిల్లా నాయకులు,పట్టణ,మండల సమన్వయ కమిటీ సభ్యులు,వివిధ అనుబంధ సంఘాల నాయకులు,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రక్తాన్ని దానం చేయండి ప్రాణదాతలుగా నిలవండి

**చేర్యాల సీఐ బానోతు రమేష్ నాయక్....వైద్యశాస్త్రంలో రక్తానికి ప్రత్యామ్నాయం లేదు....మాజీ ఎంపీపీ డాక్టర్ రామగల్ల పరమేశ్వర్....చేర్యాలలో మెగా రక్తదాన శిబిరానికి భారీ స్పందన...**




**చేర్యాల, నేటిధాత్రి:** రక్తాన్ని దానం చేయండి ప్రాణదాతలుగా నిలవాలని, వైద్యశాస్త్రంలో రక్తానికి ప్రత్యామ్నాయం లేదు చేర్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ బానోతు రమేష్ నాయక్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ మలక్ పేట బ్లడ్ బ్యాంకు వారి ఆధ్వర్యంలో చేర్యాల పట్టణంలోని అక్షయ ఆసుపత్రిలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి భారీ స్పందన వచ్చింది. ఈ శిబిరాన్ని చేర్యాల సిఐ రమేష్ నాయక్, డాక్టర్ పరమేశ్వర్ తో కలిసి ప్రారంభించారు. ఈ శిబిరానికి సుమారు 100 మంది వరకు వచ్చి రక్తాన్ని దానం చేశారు వారికి సంస్థ తరఫున ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి వ్యక్తి సంవత్సరానికి రెండుసార్లు రక్తాన్ని ఇచ్చి ప్రాణదాతలుగా నిలవాలని వారి రక్తం శుద్ధి అయి కొత్త రక్త కణాలు తయారవుతాయని సూచించారు. అన్ని దానాల కన్నా అవయవ దానం, రక్తదానం ఎంతో శ్రేష్టమైందన్నారు. అన్నారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి ధ్రువీకరణ పత్రం అందజేశారు. 45 సార్లు రక్తదానం చేసిన సీపీఐ మండల సహాయ కార్యదర్శి కత్తుల భాస్కర్ రెడ్డిని చేర్యాల సిఐ రమేష్ నాయక్ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ గూడ అపూర్వ రెడ్డి, చేర్యాల మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుర్మ ఆగంరెడ్డి, కొమురవెల్లి దేవస్థాన మాజీ చైర్మన్ ఆడెపు చంద్రయ్య, సర్పంచులు జానకి కృష్ణ లీల స్వామి, దాసరి పర్శరాములు, కౌన్సిలర్లు వీరబత్తిని సదానందం, కమలపురం గీతాంజలి రమేష్, పోతుగంటి ప్రసాద్ గౌడ్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్,బద్దిపడి రవిందర్ రెడ్డి, జంబుల రజినీకర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పుర్మ వెంకట్ రెడ్డి, బీజేపీ జిల్లా నాయకుడు ముచ్చంతుల సిద్ధారెడ్డి, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తడక లింగమూర్తి, పాల లక్ష్మీనారాయణ, బండారి కనకయ్య, బుట్టి సత్యనారాయణ, భూమిగారి రాజేందర్, బుట్టి బిక్షపతి, సీపీఐ జిల్లా నాయకులు ఈరి భూమయ్య, కత్తుల భాస్కర్ రెడ్డి, నంగి కనకయ్య, ఉప్పల రాములు, బండారి అంజయ్య, అంబాల రాము, ఎండి జహురుద్దీన్, బస్వరాజు యాదగిరి,బస్వగళ్ల రమేష్, కల్వకోట రవీందర్ రావు, భూమిగారి దామోదర్, మల్లిగారి నరసింహులు, అవుషర్ల కిషోర్, తడక లక్ష్మణ్, అవుషర్ల వెంకటేష్, గదరాజు ప్రసాద్, రామగల్ల నాగరాజు, డాక్టర్ రామగల్ల భువన్ చతుర్వేది, హైదరాబాద్ బ్లడ్ బ్యాంక్ ప్రతినిధులు డాక్టర్ శివరాం ప్రసాద్, కోయుర్ జయదాస్, పిన్న రమేష్, నిఖిల్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన వార్డ్ మెంబర్ల శిక్షణ తరగతులు



**ముఖ్యఅతిథి గా హాజరైన ట్రైని డిప్యూటీ కలెక్టర్.**

**నడికూడ, నేటిధాత్రి:** మండల పరిధిలోని గ్రామపంచాయతీ వార్డ్ సభ్యులకు గ్రామ అభివృద్ధి పారిశుధ్యం తాగునీటి నిర్వహణ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు గ్రామసభ నిర్వహణ ప్రజా సంక్షేమ పథకాలు అమలు పై జూన్ 15 నుండి 19 వరకూ ఐదు రోజులు నిర్వహించడం జరిగింది. చివరి రోజున వార్డు సభ్యులు శిక్షణ కార్యక్రమం పై మాట్లాడుతూ తమకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసి శిక్షణ ఇప్పించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా ఈ కార్యక్రమంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ తౌటం రోహిత్ నేత మాట్లాడుతూ వార్డు సభ్యులకు గ్రామాలలో విశిష్ట బాధ్యత ఉన్నదని గ్రామాలను ఆదర్శవంతమైన గా తీర్చిదిద్దుటకు సహకరించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామ రామకృష్ణ,ఏపీవో విద్యావతి మండల స్థాయి అధికారులు టి ఓ టి లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొనడం జరిగింది

# ఆరె కుల శివాజి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**నడికూడ, నేటిధాత్రి:** నడికూడ గ్రామ అరె కుల శివాజీ సంఘం నూతన కార్యవర్గ సభ్యుల ఏకగ్రీవ నిర్ణయంతో ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా మోకిడి రాజు,గౌరవ అధ్యక్షుడిగా వాంకే లక్ష్మయ్య,ఉపాధ్యక్షుడిగా వాంకే రాజు,ప్రధాన కార్యదర్శిగా కుడ్ల నారాయణరావు,కార్యదర్శిగా ఎండిగ లక్ష్మణ్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా ఎండిగ వెంకటేష్, కౌడగాని శ్రీనివాస్,కుడ్ల రాము,కుడ్ల శ్రీధర్, కుడ్ల సాయి కుమార్,తొర్నె నవీన్, అల్లాటి ప్రసాద్,ఎండిగ శ్రీధర్ ఎన్నికైనట్లు ప్రకటించారు.ఈ సందర్భంగా మోకిడి రాజు,నారాయణ రావు మాట్లాడుతూ సంఘ సభ్యుల సహకారంతో అరె కుల శివాజీ సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామనిసామాజిక,విద్యా,సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తూ సంఘ అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన సంఘం సభ్యులకు పలువురు అభినందనలు తెలియజేశారు.

# ఎంఆర్ఐ యంత్రం ప్రారంభానికి సిద్ధం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి, నేటిధాత్రి:** జిల్లా కేంద్రంలోని ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేయనున్న ఎం.ఆర్.ఐ యంత్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శుక్రవారం పరిశీలించారు. యంత్రం ఏర్పాటు పనులు తుదిదశకు చేరుకున్నాయని, ప్రారంభానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎం.ఆర్.ఐ యంత్రం అందుబాటులోకి రావడం వల్ల జిల్లాలోనే అధునాతన వైద్య సేవలు ప్రజలకు లభిస్తాయని తెలిపారు. ఎం ఆర్ ఐ చేసిన వ్యక్తుల పేర్లు రిజిస్టర్ లో నమోదు చేయాలని ఆదేశించారు. ఎం ఆర్ ఐ వైద్య సేవలకుఇప్పటివరకు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం ఉండేదని, ఇకపై సమయానుకూలంగా, తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్య పరీక్షలు చేయించుకునే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. ఆసుపత్రిలో రోగులకు సౌకర్యవంతమైన సేవలు అందించేందుకు అవసరమైన సిబ్బంది, సాంకేతిక సదుపాయాలు సమృద్ధిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా రాజేంద్రప్రసాద్, వైద్యులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# నక్ష పట్టణ సర్వే అమలుపై కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్




**నర్సంపేట, నేటిధాత్రి:** నక్ష పట్టణ సర్వే, 70 గ్రామాల అనుభవ హక్కుల (ఎంజాయ్‌మెంట్) సర్వే, భూ పటాలేతర సర్వే అమలుపై హైదరాబాద్ నుంచి ప్రధాన భూ పరిపాలన కమిషనర్ కార్యాలయ కార్యదర్శి లోకేష్ కుమార్, సర్వే, సెటిల్‌మెంట్ మరియు భూ రికార్డుల కమిషనర్ రాజీవ్ గాంధీ హనుమంత్ శుక్రవారం జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎంపిక చేసిన 70 గ్రామాల్లో అనుభవ హక్కుల సర్వే పురోగతిని సమీక్షించారు. ఆయా గ్రామాల్లో పునఃసర్వే చేపట్టేందుకు అవసరమైన గెజిట్ ప్రకటన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి, సర్వే పనులను వెంటనే ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. నక్ష పట్టణ సర్వే అమలులో నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించి పనులను వేగవంతం చేయాలని సూచించారు. అలాగే భూ పటాలేతర సర్వే పనుల అమలుపై కూడా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు మార్గనిర్దేశం చేశారు. వీడియో సమావేశంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి, సర్వే మరియు భూ రికార్డుల శాఖ సహాయ సంచాలకులు ఎం. శ్రీనివాసులు తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు...



**కేసముద్రం, నేటిధాత్రి:** కేసముద్రం మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, పార్లమెంట్ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి రాహుల్ గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు ఈ కార్యక్రమంలో జిల్లా ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ రావుల మురళి, పిసిసి మెంబర్ దస్రు నాయక్, మాజీ ఉప్పసర్పంచ్ బానోత్ వెంకన్న, బండారు దయాకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ ఎండి అయూబ్ ఖాన్, చింతకుంట్ల యాదగిరి, వేముల శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ ధారావత్ కిషోర్, మాజీ సర్పంచ్లు సాంబయ్య, గందసిరి వెంకన్న, గ్రామ పార్టీ అధ్యక్షులు కొండ సురేష్, పోలేపల్లి వెంకట్ రెడ్డి, రాజులపాటి మల్లయ్య, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండి రఫీ, కానుకల రాంబాబు, బానోత్ బాధ్య, మాజీ ఉప్పసర్పంచ్ రఫీ, రడం శ్రీనివాస్, పైరల ప్రభాకర్, కళ్ళెం శ్రీనివాస్ రెడ్డి, ఎండి తాజోద్దీన్, శ్రీరామ్ కిరణ్, బన్నిశెట్టి వెంకటేష్, ఎండి నవాజ్, ఎండి రషీద్, బనోత్ బాలు, ఎండి నయీం, గుల్లేపెల్లి రాజేష్, పరాంకుశం శ్రీహరి, కళాధర్, మామిడిచెట్టు మల్లయ్య, మదర్, ఆంగోత్ హనుమ, మహేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు..


# సింగరేణి సంస్థ నిర్వీర్యానికి రాష్ట్ర ప్రభుత్వం కుట్రలు ఏలేటి మహేశ్వర్ రెడ్డి




**శ్రీరాంపూర్, నేటిధాత్రి:** సింగరేణి సంస్థ నిర్వీర్యానికి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తుందని బిజెపి ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం శ్రీరాంపూర్ లోని పివిఆర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. సింగరేణిలోని కార్మికుల సమస్యలు, ఓపెన్ కాస్ట్, గనుల పరిశీలనకు వెళ్లిన బిజెపి ఎమ్మెల్యేల బృందానికి అనుమతి లేదంటూ పోలీసులు అడ్డుకోవడం, ప్రశ్నించిన ఎమ్మెల్యేలను అరెస్టులు చేయడం విచారకరమన్నారు. ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులం, శాసన సభ్యుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరు విచారకరమన్నారు. సింగరేణిలో రూ. 1600 కోట్ల విలువైన 40 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు మాయమైందని, ఇందులో రాజకీయ జోక్యం ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విచ్చలవిడిగా సింగరేణి సంపదను దోచుకుంటుందని ఆరోపించారు. సింగరేణి వ్యవస్థను అస్తవ్యస్తం చేస్తుందని విమర్శించారు. కార్మికులకు సంబంధించిన లాభాలు రావడంలేదని ఆరోపించారు. టెండర్ల ప్రక్రియలో ఏమాత్రం పారదర్శకత లేదని, పూర్తిస్థాయిలో సింగరేణి వ్యవస్థను నిర్వీర్యం చేసే దిశగా అడుగులు వేస్తున్నారని ఆరోపించారు. మాయమైన నాణ్యమైన బొగ్గు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉంటుందని ప్రశ్నించారు. అరెస్టులతో కార్మికుల మౌలిక వసతులు, వారి సంక్షేమం, గనుల పరిరక్షణ కోసం పోరాడుతున్న బిజెపిని ఆపలేరని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెర్రబెల్లి రఘునాథ్, ఎమ్మెల్యేలు వెంకటరమణారెడ్డి, పాల్వాయి హరీష్ బాబు, సూర్యనారాయణ, రామారావు పాటిల్, రాకేష్ రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, అధిక సంఖ్యలో బిజెపి కార్యకర్తలు శ్రేణులు పాల్గొన్నారు.


# కరీంనగర్‌లో ఘనంగా శ్రీ మహాశక్తి దేవాలయ షోడశ (16వ) వార్షికోత్సవం

## ఆధ్యాత్మిక శోభతో పులకించిన దేవాలయం.... దేవాలయం కోరికలు తీర్చే కేంద్రం కాదు.. ఓ ఆధ్యాత్మిక స్ఫూర్తి కేంద్రం....పతిరోజూ సూర్య నమస్కారం చేయండి.. అంతా శుభం జరుగుతుంది..విడిపోతే పడిపోతాం... కలిసి ఉంటే బలంగా ఉంటాం..





**కరీంనగర్,నేటిధాత్రి:** వార్షికోత్సవం సందర్భంగా జగద్గురువులు శ్రీ శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి వ్యాఖ్యలు.. కరీంనగర్ ప్రజల ఆరాధ్య దైవాలు, మహిమాన్విత శక్తి స్వరూపులైన శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్లు కొలువుదీరిన దివ్య క్షేత్రం "శ్రీ మహాశక్తి దేవాలయం". అఖండ భక్తి పారవశ్యంతో, ఆధ్యాత్మిక శోభతో ఈ దేవాలయ షోడశ (16వ) వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం అత్యంత వైభవంగా జరిగాయి. జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి స్వామి వారి దివ్య పర్యవేక్షణలో జరి గిన ఈ వేడుకలకు భక్తులు భారీగా తరలివచ్చారు. సర్వాంగ సుందరంగా అలంకరించిన ఆలయంలో తెల్లవారుజాము నుంచే ప్రత్యేక పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. వైభవంగా పూజా కార్యక్రమాలు, అభిషేకాలు జరిగాయి. ఉదయం 4:30 గంటలకు జగద్గురువుల కరకమలాల ద్వారా శ్రీ లక్ష్మీ గణపతి స్వామి, శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్లు, అనంతనాగేంద్ర స్వామి వారికి విశేష అభిషేకాలు నిర్వహించారు. ఉదయం 8:00 గంటలకు స్వస్తిపుణ్యాహవాచనం, గణపతి పూజ, అఖండ దీపారాధన, సర్వతోభద్ర మండల పూజలను భక్తిశ్రద్ధలతో జరిపారు. లోక కళ్యాణార్థం లక్ష్మీగణపతి హోమం, రుద్ర సహిత చండీ హోమాలను వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య నిర్వహించి, పూర్ణాహుతితో కార్యక్రమాన్ని సంపన్నం చేశారు. ఈ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా భక్తులకు జగద్గురువుల దివ్యోపదేశం చేశారు. శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి స్వామి భక్తులను ఉద్దేశించి అనుగ్రహ భాషణం చేశారు. ఆ సందర్భంగా విద్యారణ భారతీయ స్వామి మాట్లాడుతూ "దేవాలయం అంటే కేవలం కోరికలు తీర్చుకునే





కేంద్రం కాదు; అది ఒక గొప్ప ఆధ్యాత్మిక స్ఫూర్తి కేంద్రం. ఇక్కడ లభించే ప్రశాంతతను మనం అనుభవంలోకి తెచ్చుకోవాలన్నారు. దైనందిన అలవాట్లలో మార్పు చేసుకోవాలన్నారు. "మనుషులు ఆరోగ్యంగా, ఉత్సాహంగా ఉండటానికి ప్రతిరోజూ సూర్య నమస్కారాలు ఆచరించాలని, దీనివల్ల మనకు అపారమైన శక్తి లభించడమే కాకుండా, అంతా శుభం జరుగుతుందన్నారు. "సమాజంలో మనం విడిపోతే పడిపోతాం.. అదే కలిసి ఉంటే బలంగా ఉంటాం. ఐక్యమత్యమే మహా బలం, ఇదే ధర్మ మార్గం" అన్నారు. మహిళలకు కూడా పై నినాదం వర్తిస్తుందన్నారు. ఎందుకంటే మహిళలు తమ వెంట్రుకలను గట్టిగా అల్లుకొని ముడి వేసుకుంటే వెంట్రుకలు బలంగా ఉంటాయని, లేదు ఫ్యాషన్ కోసం విరబోసుకునే విధంగా చేస్తే జుట్టు రాలిపోయి బలహీన పడతారని స్వామీజీ సందర్భంగా అన్నారు. తలకు నూనెకి పెట్టుకోవడం ఎంతో ముఖ్యమన్నారు. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ నడవాలన్నా, వాహనాలు నడవాలన్నా ఆయిల్ ప్రాముఖ్యత ఎంత ఉందో, మనిషికి తలపై ఆయిల్ పెట్టుకోవడం కూడా అంతే ముఖ్యమైందన్నారు. తలలో ఉండే మెదడు సరిగా పనిచేయాలన్న నూనె రాయడం తప్పనిసరి అన్నారు. ఈ వార్షికోత్సవ కార్యక్రమంలో అశేష సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

# భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి సంపూర్ణ సహకారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పాటన్‌చేరు, నేటిధాత్రి:** పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం తెల్లాపూర్ లో ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర భవన మరియు ఇతర నిర్మాణ రంగాల కార్మికుల సంఘం తెల్లాపూర్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటాన్చెరు నియోజకవర్గంలో రియల్ ఎస్టేట్ రంగం వేగంగా అభివృద్ధి చెందుతుందని.. ఈ నేపథ్యంలో భవన నిర్మాణ రంగ కార్మికుల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. భవన నిర్మాణ కార్మికుల సంఘం కోసం అతి త్వరలో స్థలం కేటాయిస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలోనూ తగు ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు. అసోసియేషన్ తరపున ప్రతి కార్మికుడు గ్రూప్ ఇన్సూరెన్స్ చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమిరెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, సీనియర్ నాయకులు మల్లారెడ్డి, శ్రీశైలం, దయాకర్, శ్రీ పాల్ రెడ్డి, నాగరాజు, సాగర్, హర్ష, ఇంద్రారెడ్డి, సంఘం అధ్యక్షులు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సాయి నగర్ కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి

## SVSB అపార్ట్మెంట్ లో సొంత నిధులతో బోరు, స్వాగత తోరణం..పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి...



**పాటన్‌చేరు, నేటిధాత్రి:** రామచంద్రపురం డివిజన్ పరిధిలోని శ్రీ సాయి నగర్ కాలనీ, SVSB అవతార్ అపార్ట్మెంట్ వాసుల సమస్యల పరిష్కారానికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం సాయంత్రం మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులతో కలిసి కాలనీలలో పర్యటించారు. ఈ సందర్భంగా SVSB అవతార్ అపార్ట్మెంట్ వాసులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. అపార్ట్మెంట్ వాసుల విజ్ఞప్తి మేరకు 24 గంటల్లోగా నూతన బోర్వెల్ వేయించడంతోపాటు స్వాగతం తోరణం నిర్మిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం శ్రీ సాయి నగర్ కాలనీ వాసులతో మాట్లాడుతూ.. ప్రజల సౌకర్యార్థం సొసైటీ కార్యాలయ భవనం, ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. జాతీయ రహదారి నుండి కాలనీ లోపలికి వెళ్లేందుకు ర్యాంపులతో పాటు బెల్ మౌత్ రోడ్లు ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. బస్ డిపో రోడ్డుతో పాటు కాలనీల అంతర్గత రోడ్ల మరమ్మతుకు నిధులు కేటాయిస్తామని తెలిపారు. రాబోయే రోజుల్లోనూ కాలనీ అభివృద్ధికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అంజయ్య, ఈఈ సురేష్, డిఈలు వెంకటరమణ, శివకుమార్, నాగరాజు, సీనియర్ నాయకులు పరమేష్, ఐలేష్, కుమార్ గౌడ్, రాజు, కాలనీల అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, రవి కిరణ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# సేల్స్‌ఫోర్స్ కంపెనీ ఉద్యోగుల ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగులు, పుస్తకాల పంపిణీ



**పాటన్‌చేరు, నేటిధాత్రి:** భారతీనగర్ డివిజన్ పరిధిలోని ఎల్.ఐ.జి కాలనీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు సేల్స్‌ఫోర్స్ కంపెనీ ఉద్యోగుల ఆధ్వర్యంలో బ్యాగులు, పుస్తకాల పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి పాల్గొని విద్యార్థులకు పాఠశాల సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె పాఠశాల అభివృద్ధి, అవసరమైన మౌలిక వసతుల మెరుగుదలపై సేల్స్‌ఫోర్స్ ప్రతినిధులను కోరారు. దీనికి స్పందించిన వారు పాఠశాల అభివృద్ధి పనులను వీలైనంత త్వరగా చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సేల్స్‌ఫోర్స్ కంపెనీ ఉద్యోగులు కార్ల్ లార్సినా, అర్జున్ సాహా, పాండురంగారావు రాళ్లపల్లి, ఎల్.ఐ.జి కాలనీ అధ్యక్షులు యాదగిరి రెడ్డి, డైరెక్టర్ శామ్యూల్ జాన్, సత్యవతి, సరిత తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి సహకరిస్తున్న సేల్స్‌ఫోర్స్ కంపెనీ ఉద్యోగులను ఈ సందర్భంగా అభినందించారు.



# నీట్ పరీక్షా కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు



వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**నర్సంపేట, నేటిధాత్రి:** ఆదివారం జరిగే నీట్ పరీక్ష సజావుగా నిర్వహించేందుకు పరీక్షా కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు అమలు చేస్తున్నట్లుగా వరంగల్ పోలీస్ కమిషన్ సన్ ప్రీత్ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. వరంగల్ పోలీస్ కమిషనర్ పరిధిలో ఈ నెల 21 న ఆదివారం జరిగే నీట్ పరీక్ష సంబంధించి పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ ప్రకారం నిషేధాజ్ఞలు అమలు చేయబడతాయని పేర్కొన్నారు. ఈ ఉత్తర ప్రకారం పరీక్ష జరిగే 500 మీటర్ల పరిధిలో ప్రజలు గుంపులుగా గుమి కూడటం, సభలు సమావేశాలు ర్యాలీలు ధర్నాలు నిషేధించబడ్డాయని వివరించారు. అలాగే పరీక్షా జరిగే పరిసరాలలో పరీక్ష సమయంలో జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని ఆదేశించారు. ఈ ఉత్తర్వులు ఉదయం ఆరు గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు. ఎవరైనా ఈ ఉత్తరం అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ హెచ్చరించారు.

# గౌరీ అమ్మవారి పూజలో ప్రముఖులు



**వనపర్తి, నేటిధాత్రి:** వనపర్తి జిల్లా కేంద్రం రాజ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ లో వాసవి వనితా క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పూజలో ప్రముఖులు కలకొండ రమేష్ చంద్ర ఇటుకూరి బుచ్చయ్య బచ్చు రాము దాచ లక్ష్మినారాయణరాఘవేంద్ర వై వెంకటేష్ లగిశెట్టి అశోక్ వజ్రాల సాయి బాబా పందరయ్య తదితరులు పాల్గొని అమ్మవారిని దర్శనము చేసుకున్నారు అనతరము తీర్థప్రసాదాలు స్వీకరించారు

# విషాదంలో ఉన్న కుటుంబాలకు బిజెపి నేత కీర్తి రెడ్డి భరోసా



**మొగుళ్లపల్లి, నేటిధాత్రి:** మొగుళ్లపల్లి మండలంలో విషాదంలో ఉన్న రెండు కుటుంబాలను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చందుపట్ల కీర్తి రెడ్డి శుక్రవారం పరామర్శించి భరోసా కల్పించారు. మొట్లపల్లి గ్రామానికి చెందిన పిల్లలమర్రి రామలింగారావు గారు, గుండ్ల కర్తి గ్రామానికి చెందిన పోతుగంటి చిన్న ఐలయ్య గారు ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న కీర్తి రెడ్డి గారు ఇరు గ్రామాలకు వెళ్లి మృతుల కుటుంబ సభ్యులను కలిసి తీవ్ర సంతాపం తెలిపారు. వారి కుటుంబాలకు ధైర్యం చెబుతూ, కష్ట సమయంలో పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కీర్తి రెడ్డి గారు మాట్లాడుతూ, "బీజేపీ ఎప్పుడూ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటుంది. మీకు ఎలాంటి అవసరం వచ్చినా మమ్మల్ని సంప్రదించండి. పిల్లల భవిష్యత్తుకు కూడా మా సహకారం ఉంటుంది" అని భరోసా ఇచ్చారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషిధర్ రెడ్డి గారు, రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపయ్య గారు, జిల్లా ఉపాధ్యక్షులు మోరే రవీందర్ రెడ్డి గారు, మండల అధ్యక్షులు మోరే వేణుగోపాల్ రెడ్డి గారు, జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల రాజు గారు, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సయ్యద్ గాలిఫ్ గారు, వంగ రవి గారు, సోషల్ మీడియా కన్వీనర్ రాకేష్ రెడ్డి గారు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


నిష్పక్షపాత కర్తవ్య నిర్వహణం

# నేటిధాత్రి

తెలుగు వార్త పత్రిక

శనివారం 20-06-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 74 రూ॥ 6.00



# ఉత్తమ్ గుడ్ డెసిషన్..
# స్టీఫేన్ సూపర్ సజెషన్



## కిరాయి తప్పింది.. ప్రభుత్వానికి భారం దిగింది






## ఖజానాకు 300 కోట్లు చేరింది!

## రెండేళ్లుగా గోడౌన్లలో బఫర్ స్టాక్ ఖాళీ అయ్యింది



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘువేందర్ రావ్
9063524136, 9908658888




2.14.2. Security Deposit


- The successful bidder shall deposit a **Security Deposit equivalent to 10%** of the tendered lot value **within 5 days** from the date of award of tender / issue of appointment order as specified in **Annexures VII.**
- The **EMD amount** of the successful bidder will be **adjusted** against the Security Deposit.
- Failure to remit the Security Deposit within the stipulated period shall result in:
  - **Cancellation** of the award of contract / tender,
  - **Forfeiture** of the EMD, and
  - **Blacklisting** of the bidder.

2.14.3. Agreement

Upon remittance of the Security Deposit, the successful bidder shall **execute an Agreement** with **TGSCSCL** in the prescribed format provided in **Annexure V.**

2.14.4. Undertaking

An **Undertaking on non-judicial stamp paper of ₹100/-** shall be submitted by the bidder stating that the **rice purchased from TGSCSCL shall be utilized exclusively for domestic consumption** and **shall not be** [illegible] Further, the bidder shall undertake that the [illegible] purchased [illegible] State Government [illegible] other rice millers.



TELANGANA STATE CIVIL SUPPLIES CORPORATION LIMITED
Regd. Office: "B" block, # 5-3-655/1A, C S Bhavan, Somajiguda, Hyd – 82.

PDS.II (3) / Coarse Variety (DB) / 2025-26 Dt: 26.12.2025

Sub:- TGSCSCL- PDS – E- TENDERS for disposal of 1.48 LMTs Coarse Variety Rice (FRK Doddubiyyam) through e-auction through GeM Platform – Request for uploading of RFP in TGSCSCL website – Reg.

Ref: Tender notice No. PDS.II (3) / Coarse Variety (DB) /2025-26, Dt:26.12.2025.

Telangana State Civil Supplies Corporation Limited is inviting **E-Tenders** through **GeM Platform,** for disposal 1.48 LMTs of Coarse Variety Rice (FRK Doddubiyyam) through e-auction.

The approved tender notice is enclosed, and the same may kindly be uploaded in the TGSCSCL website.

Encl: Tender Notice

General Manager (PDS)

To
The Deputy Commissioner (IT),
Civil Supplies Dept.,
Hyderabad.

Copy to the Project Manager, (IT Wing), TGSCSCL, Hyderabad.

1. Request for proposal for Sale of Coarse Variety Rice (Doddubiyyam) by TGSCSCL.

1.1 The **Telangana State Civil Supplies Corporation Limited** (TGSCSCL), Hyderabad, Telangana, invites bids from **Traders, Bulk Buyers, Central and State Cooperative Organisations, Private Parties, State Governments, and Cooperatives** (including **Beverage Manufacturers, Distilleries, and Ethanol-Producing Companies**) for the **sale of Coarse Variety Rice (Doddubiyyam)** lying at various **Buffer Godowns, MLS Point Godowns, and Fair Price Shops** across the State through a **Forward e-Auction** with a **base price fixed at ₹24.00 per kg** (exclusive of applicable taxes and statutory levies).

1.2 TGSCSCL proposes to sell **Coarse Variety Rice (Doddubiyyam)** through **Forward e-Auction on the Government e-Marketplace (GeM) platform.** The **total quantity offered** for sale is approximately **1.40 Lakh Metric Tonnes (LMTs).** The stock is presently held in various **Buffer Godowns, MLS Points,** and **Fair Price Shops** across Telangana with a base price **fixed at ₹24.00 per kg.** Detailed **district-wise and location-wise quantities** are provided in **Annexures I.** The sale shall be conducted strictly on an **"As is Where is" basis** through the GeM portal.

| Sl. No | Name of the Godown | Availability of the stocks (Qty in MTs) |
| --- | --- | --- |
| 1 | Buffer Godown | 1,00,034.937 |
| 2 | MLS Points | 13,427.225 |
| 3 | FP Shops | 26,800.478 |
| | Total | 1,40,262.640 |

1.3 Interested bidders may **physically inspect the stocks** of Coarse Variety Rice (Doddubiyyam) on any **working day between 10:30 AM and 5:00 PM,** up to the **last date for submission of bids.**

Details of **district-wise, godown-wise, MLS Point-wise, and Fair Price Shop-wise stocks,** along with **contact details of the respective officers,** are provided in **Annexures I & II.**

1.4 The **procedure for enrolment, registration of buyers,** and the **terms and conditions of sale** of Coarse Variety Rice (Doddubiyyam) can be viewed on the **GeM portal.** TGSCSCL reserves the right to **amend or modify certain clauses** of the terms and conditions, if necessary, prior to the conduct of the e-Auction on or before submission of the bid end date.

> Any such amendments or notifications will be published on the official websites:

- www.gem.gov.in
- tgscsl.telangana.gov.in

> Note : Participants are advised to regularly visit the designated portals for updated information. The Corporation shall not issue individual notifications to tenderers regarding any changes or amendments, if any, made to the tender conditions or schedule.

హైదరాబాద్, నేటిధాత్రి:

ఒక మంచి ప్రయత్నం జరిగింది. రాష్ట్ర ఖజానాకు రూ.300 కోట్లు చేరింది. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తీసుకున్న నిర్ణయం వల్ల ఒక మంచి పని జరిగింది. అయితే ఈ విషయం అర్థం కాని కొన్ని మీడియా సంస్థలు అవగాహనా రాహిత్యంతో లేని పోని ప్రచారం చేస్తున్నారు. ప్యాక్ట్ చెక్ చేసుకోకుండానే రకరకాల వార్తలు ప్రసారం చేస్తున్నారు. లేని పోని అపోహాలకు కారణమౌతున్నారు. గతంలో నేటిధాత్రి దినపత్రిక ఓ వార్త కథనం రాసింది. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు గత రెండేళ్లుగా సన్న బియ్యం సరఫరా చేస్తున్నారు. రేషన్ షాపులకు గతంలో దొడ్డు బియ్యం సరఫరా చేసేవారు. కాంగ్రెస్ ప్రభుత్వం విచ్చిన తర్వాత రాష్ట్రంలో రేషన్‌కార్డు దారులకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నారు. గతంలో సరఫరా చేసే బియ్యం రాష్ట్రంలో వున్న ప్రైవేటు వ్యక్కులకు చెందిన గోడౌన్లలో నిలువ చేస్తూ వుంటారు. అలా గతంలో నిలువ చేసిన బియ్యం బఫర్ స్టాక్‌ను వినియోగించుకోవాల్సిన అవసరం రాకుండాపోయింది. అందువల్ల ఆ బియ్యం గోడౌన్లలోనే వుంటోంది. ఆ గోడౌన్లు ఖాళీ చేసి, ప్రస్తుతం ఆ గోడౌన్లలో సన్న బియ్యం నిలువ చేయాలని ప్రభుత్వం సంకల్పించింది. ఆ బియ్యం మొత్తం దాదాపు లక్షా నలభై వేల మెట్రిక్ టన్నులు వుంది. ఆ బియ్యం కొనుగోలు కోసం ప్రభుత్వం టెండర్ ప్రకటించింది.

ఆ గోడౌన్లలో వున్న దొడ్డు బియ్యాన్ని ఓపెన్ టెండర్ ద్వారా అమ్మకానికి పెట్టింది. ఓ ముగ్గురు టెండర్ దక్కించుకున్నారు. ప్రభుత్వం నిర్ణీత ధరను కిలో బియ్యానికి రూ.21.70 గా నిర్ణయించింది. దాని వల్ల ప్రభుత్వ ఖజానాకు రూ.300 కోట్లు చేరింది. అయితే దీనిపై రాద్దాంతం చేసి రాష్ట్ర ప్రభుత్వాన్ని అబాసు పాలు చేయడం కోసం కొంత మంది మిల్లర్లు ప్రయత్నం చేస్తున్నారు. ఇక్కడ వాళ్ల స్వార్థం కూడ వుంది. కాని లేని లెక్కలను చెప్పి, మీడియాను కూడా కొంత మిల్లర్లు తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారు. ఆ మీడియా సంస్థలు నిజా నిజాలు తెలుసుకోకుండా మిల్లర్లు చెప్పిన మాటలే నమ్మి, అబద్దాలు ప్రసారం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేటు గోడౌన్లలో వున్న మొత్తం బియ్యం కేవలం లక్షా నలభై వేల మెట్రిక్ టన్నులు మాత్రమే. కాని మీడియా సంస్థలు ఒక కోటి నలభై లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం అంటూ వార్తా కథనాలు ప్రసారం చేస్తున్నారు. తెలంగాణ మొత్తం మీద ఒక సీజన్‌లో పండే వరి ఒక కోటి నలభై లక్షల మెట్రిక్ టన్నులు. అందులో ప్రభుత్వం సేకరించేది కోటి టన్నుల వరకు వుంటుంది. ఆ కోటి టన్నుల వడ్లను బియ్యంగా మార్చితే ఎంత వస్తుందన్న కనీసం అవగాహన కూడా లేని కొన్ని మీడియా చానళ్లు తమ ఇష్టాను సారం వార్తలు ప్రసారం చేస్తూ వస్తోంది. నిజానికి ఆ బియ్యం గత ప్రభుత్వ హయాంలో దాచింది. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత తెలంగాణలో రైతులు ఎక్కువగా సన్నాలు మాత్రమే పండిస్తున్నారు. ఆ సన్నాలలో కేంద్రం కొనుగోలు చేయగా మిగిలిన సన్న బియ్యాన్ని నేరుగా రాష్ట్ర ప్రభుత్వం పేదల ఆకలి తీర్చేందుకు వినియోగిస్తోంది. ఈ మాత్రం కూడా కొన్ని మీడియా సంస్థలకు అవగాహన లేదు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఎలాగూ దొడ్డు బియ్యం సరఫరా చేయడం లేదు. ఆ బియ్యం అమ్మడం వల్ల గోడౌన్లు ఖాళీ అవుతాయి. ప్రస్తుతం ప్రజలకు అందిస్తున్న సన్న బియ్యం అవే గోడౌన్లలో నిలువ చేసుకునే అవకాశం వుంటుంది.

అనవసరంగా ఇప్పటికే రెండు సంవత్సరాలుగా దొడ్డు బియ్యం నిలువ చేయాల్సి వచ్చింది. ప్రతి నెల ఆ ప్రైవేటు గోడౌన్లకు రూ.3 కోట్ల వరకు చెల్లింపులు చెల్లించాల్సి వస్తోంది. అలా ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం ఆ దొడ్డు బియ్యం కోసం సుమారు 70 కోట్లకు పైగా ఖర్చు చేయాల్సి వచ్చింది. అదే గోదాముల్లో సన్న బియ్యం నిలవ చేస్తే అటు ప్రజలకు మేలు జరుగుతుంది. ఇటు ప్రభుత్వానికి నిలువ ఇబ్బంది లేకుండాపోంది. ఇంత మంచి ఆలోచన రాష్ట్ర సివిల్ సప్లై కమీషనర్ స్టీఫెన్ రవీంద్ర చేశారు. దానిని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అమలు చేశారు. రెండు రకాలుగా ప్రయోజనం చేకూరే నిర్ణయం తీసుకున్నారు. ఈ గోడౌన్లు ఖాళీ చేయడం వల్ల కొంత మంది మిల్లర్లుకు ఇబ్బందిగా మారింది. తెలంగాణలో రికార్డు స్థాయిలో సన్నాలు పండుతున్నాయి. ఆ వడ్లను నిలువ చేసే సామర్థ్యం సరిపడా లేదు. దాంతో ప్రభుత్వం మిల్లర్లను నిలువ చేయాలని చెబుతుంది. అలా వడ్లను నిలువ చేసే బాధ్యతలు మిల్లర్లు తీసుకునేవారు. అలా ప్రభుత్వ ఆదేశాలతో నిలువ చేసిన వడ్లలో సగం అమ్ముకున్న మిల్లర్లు వున్నారు. బియ్యంగా మార్చి రాత్రికి రాత్రి తరలించిన వాళ్లున్నారు. ప్రభుత్వం ఇచ్చిన వడ్ల లెక్కలను తారు మారు చేసిన వాళ్లు ఎంతో మంది మిల్లర్లు వున్నారు. విజిలెన్స్ విభాగం వచ్చినప్పుడు రకరకాల కారణాలు చెప్పి తప్పించుకునేవారు. ఆఖరుకు ఎలుకలు, పంది కొక్కులు తిన్నాయని కూడా మిల్లర్లు చెప్పి తప్పించుకున్న సందర్భాలున్నాయి. ఓ వైపు ప్రభుత్వం ఇచ్చే వడ్లను నిలువ చేయలేమని చెబుతూనే, మరో వైపు ఆ వడ్లను మింగిన మిల్లర్లు వున్నారు. ఇప్పుడు అకస్మాత్తుగా తెలంగాణలో దొడ్డు బియ్యం నిలువ చేసిన గోడౌన్లు ఖాళీ అయితే, మిల్లర్ల నుంచి వెంట వెంటనే ప్రభుత్వం బియ్యం ఆ గోడౌన్లకు చేర్చుకుంటుంది. మిల్లర్ల అక్రమాలు చేయలేకుండాపోతుంది. ఓ వైపు మిల్లింగ్ చార్జీలు సరిపోవడం లేదు. బకాయిలు రావడం లేదంటూ కాకమ్మ కథలు చెప్పే మిల్లర్లు, ప్రభుత్వం ఇచ్చే వడ్లను అమ్ముకుంటూ వున్నా సాగిపోయింది. ఇకపై అలాంటి మిల్లర్ల ఆటలు సాగవు. ఎలాగూ ఎప్పటి బియ్యం అప్పుడు ఆ గోడౌన్లనుంచి రేషన్ దుఖానాలకు వెళ్లిపోతుంది. గోడౌన్లు ఖాళీ అవుతుంటాయి. మిల్లుల వద్ద వున్న బియ్యం ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి లెక్క చెప్పాల్సి వస్తుంది. మిల్లర్లు దోచుకోవడానికి వీలు లేకుండాపోతుంది. అందువల్ల ఆ గోడౌన్ల నుంచి బియ్యం తరలింపును వివాదం చేస్తే, మిల్లుల్లో వున్న వడ్లకు లెక్కలు అడిగేందుకు వీలుండదు. పెద్దఎత్తున వస్తున్న వడ్లను తీసుకోమని ప్రభుత్వాన్నే బ్లాక్ మెయిల్ చేసే పరిస్థితి ఇకపై వుండదు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తీసుకున్న నిర్ణయం కొంత మంది మిల్లర్ల గొంతుల్లో పచ్చి వెలక్కాయ పడినంత పనైంది. ఇప్పుడు మీడియా ద్వారా అవాస్తవాలు రాయిస్తే, దొడ్డు బియ్యం తరలింపు తాత్కాలికంగా ఆగిపోతుంది. ప్రభుత్వం తమపై ఆధారపడాల్సి వుంటుందని మిల్లర్లు ఎత్తుగడ వేశారు. సివిల్ సప్లై శాఖ తీసుకున్న నిర్ణయంపై రకరకాల వార్తలు రాయిస్తున్నారు. కేవలం 300 కోట్ల రూపాయల బియ్యాన్ని రూ.3వేల కోట్లుగా అసత్యాలు ప్రసారం చేస్తున్నారు. ఇలా కొంత మంది మిల్లర్లు ఆడుతున్న నాటకంలో వాస్తవాలు తెలుసుకోకుండా మీడియాకూడా హడావుడి చేస్తోంది. నిజానికి అసలు నిజం ఇది. అక్కర లేని దొడ్డు బియ్యాన్ని గోడౌన్లలో దాచి వుంచి, వాటి కోసం నెల నెల కోట్లాది రూపాయలు అద్దెలు చెల్లించాల్సి వస్తోంది. అదే దొడ్డు బియ్యం ప్రైవేటు వ్యాపారులకు అమ్మేస్తే ప్రభుత్వానికి కిరాయి మిగులుతుంది. పైగా బియ్యం అమ్మకం వల్ల ఆదాయం సమకూరుతుంది. ఇక్కడ మిలర్లు మరో రకమైన ప్రచారాన్ని కూడా సాగిస్తున్నారు. గోడౌన్లలో రెండేళ్లుగా వున్న బియ్యం ముక్కిపోయి వుంటాయని, చెడిపోయి వుంటాయని వాటిని కొనుగోలు చేసిన వాళ్లు మార్కెట్‌లోకి వదిలితే, ఆరోగ్యాలు పాడౌతాయని ప్రచారం చేస్తున్నారు. నిజానికి ప్రైవేటు గోడౌన్లకు ప్రభుత్వం కోట్లాది రూపాయలు అద్దెలు చెల్లించేది కేవలం నిలవ కోసమే కాదు, ఆ బియ్యం చెడిపోకుండా కూడా జాగ్రత్తలు తీసుకునేందుకు చెల్లిస్తారు. ఆ బియ్యంలో కనీసం పురుగు కూడా రాకుండా, ఒక్క బస్తా కూడా వృదా కాకుండా ప్రైవేటు గోడౌన్ నిర్వాహకులు ఎంతో జాగ్రత్తగా వాటిని భద్రపరుస్తారు. ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూనే వుంటారు. అదికారుల వద్ద పక్కాగా లెక్కలుంటాయి. అయినా మిల్లర్లు లేనిపోనివి సృష్టిస్తున్నారు. ఆ బియ్యం బీర్ల కంపనీలకు కాకుండా, ప్రజలకు అమ్మకాలు జరక్కుండా చూడాలంటూ ఉచిత సలహాలు పడేస్తున్నారు. మిల్లర్ల కాళ్ల కింద భూమి కదిలిపోయే పరిస్థితి వస్తుందని వాళ్లు ఊహించలేదు. ఇంత కాలం చేసిన దోపిడీ చేసేందుకు అవకాశముండదని ఆందోళన చెందుతున్నారు.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి
TQRCG




- దీనిపై కొన్ని మీడియా సంస్థలు అవగాహన లేని వార్తలు ప్రసారం చేస్తున్నాయి.
- లక్షా నలభై వేల మెట్రిక్ టన్నులకు బదులు కోటి నలభై లక్షల మెట్రిక్ టన్నులు అనుకుంటున్నారు!
- తెలంగాణలో పండే పంట ఎంతో కూడా అవగాహన లేకుండా వార్తలు రాస్తున్నారు.

ఎలాగైనా దొడ్డు బియ్యం తరలింపును అడ్డుకోవాలనే కుట్రలను మీడియా ద్వారా చేస్తున్నారు.

## ఎపిసోడ్-2 ఆత్మహత్యలు చేసుకుంటే బాకీ చెల్లించాల్సిన అవసరం లేదా?

- కోట్ల రూపాయలు బాకీ ఉన్నవారే ప్రభుత్వానికి పిటిషన్లు పెట్టి బ్లాక్మెయిల్ చేస్తున్నారా?
- పిటిషన్లు ఇస్తున్న వారి ఎలిజిబిలిటీ ఏంటి?
- ప్రభుత్వానికి వీరు ఎన్ని ఏసీకేలు బాకీ ఉన్నారు?
- ఆర్.ఆర్ ఆక్ట్ పెట్టి మిల్లులను ఎందుకు వేలం వెయ్యట్లేదు?
- ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టిన మిల్లర్లపై చర్యలకు ఎందుకు పూనుకోవట్లేదు?

త్వరలో మీ "నేటిధాత్రి"లో ఎక్స్‌క్లూజివ్ గా.

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999